మాట్లాడుతున్న డాక్టర్ లక్ష్మణ్

రామ్‌లీలా మైదానంలో బీసీ ఆత్మగౌరవ సభ

జీడిమెట్ల, నవంబర్ 23, ప్రభాతవార్త : బిజెపి ఓబీసీ మోర్చా ఆధ్వర్యం లో గురువారం రామ్‌లీలా మైదానంలో బీసీ ఆత్మగౌరవ సభను నిర్వహిం చారు. ఈ కార్యక్రమానికి బిజెపి ఓబిసి మోర్చా జాతీయ అధ్యక్షుడు డాక్టర్ లక్ష్మణ్ ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నయా నిజాం కెసిఆర్ నిరంకుశ పాలనకు ఈ నెల 30వ తేదీన ముగింపు పలుకుదామన్నారు. కుటుంబ పాలనను అంతమొందించి, సకల జనుల సౌభాగ్య తెలంగాణను సాదిద్దామన్నారు. బిఆర్ఎస్ గెలిస్తే కెసిఆర్ కుటుంబ సభ్యులు ముఖ్యమంత్రి అవుతాడని, బిజెపి గెలిస్తే ఒక బీసీ బిడ్డ సీఎం అవుతాడని అన్నారు. బీసీ ముఖ్యమంత్రి కావాలంటే బిజెపికి ఓటేయ్యండి, కెసిఆర్ కుటుంబ సభ్యులు ముఖ్యమంత్రి కావాలంటే బిఆర్ఎస్‌కు ఓటు వేయండి అని అన్నారు. ప్రధాని నరేంద్రమోడీ ఆశీస్సులతో కుత్బుల్లాపూర్ బిజెపి అభ్యర్థిగా పోటీ చేస్తున్న శ్రీశైలంగౌడ్‌ని భారీ మెజార్టీతో గెలిపించాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమానికి బీసీ సంక్షేమ సంఘాల నాయకులు, కుల నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఓబీసీ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు ఆల భాస్కర్, రాష్ట్ర మాజీ ఉపాధ్యక్షుడు డా.ఎస్.మల్లారెడ్డి, ఓబిసి నాయకులు నందనం దివాకర్, పత్తి రఘుపతి, లక్ష్మణ్, భానుచందర్, రవి తదితరులు పాల్గొన్నారు.

హైదరాబాద్ వార్త

నగరంలో పలుచోట్ల వర్షం

అక్కడక్కడ చిరుజల్లులు.. ఇబ్బందుల్లో ప్రజలు

హైదరాబాద్, నవంబరు 23 ప్రభాతవార్త : నగరంలో పలుచోట్ల వర్షం కురిసింది.అక్కడక్కడ చిరుజల్లులు కురిశాయి. గురువారం ఉదయం నుంచి నగరంలో మబ్బులు కమ్ముకున్నాయి. వాతావరణం చల్లగా మారింది. కాసే పటికే నగరానికి మేఘాలు కమ్ముకున్నాయి. చలితో వణుకుతున్న భాగ్య నగర వాసులకు వానపడటంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. నగరం లో రెండు నుంచి మూడురోజులపాటు ఓ మోస్తరు భారీ వర్షాలు కురుస్తా యని వాతావరణశాఖ అధికారులు పేర్కొంటూన్నం జూబ్లీహిల్స్, బంజారా హిల్స్, మాదాపూర్, ఫిల్మ్‌నగర్, అమీర్‌పేట, బోయిన్‌పల్లి, మారేడ్‌పల్లి, చిలుకలగూడ, బేగంపేట, ప్యాట్నీ సెంటర్ అల్వాల్, తిరుమలగిరి, కూకట్ పల్లి, హైదర్‌నగర్, జీడిమెట్ల, అల్వాన్‌కాలనీ, బాచుపల్లి, నిజాంపేట, ఈసీ ఐఎల్, తార్నాక, బోడుప్పల్, రామంతాపూర్, అంబర్‌పేట, ముషీరాబాద్ తదితర ప్రాంతాల్లో భారీ వర్షం కురిసింది.

మాదాపూర్, హైటెక్‌సిటీ, కుత్బుల్లాపూర్, పంజాగుట్ట తదితర ప్రాంతాల్లో వర్షం కురిసింది. అప్రమత్త మైన జిహెచ్ఎంసి అధికారులు చర్యలు చేపట్టాలని, ప్రజలు అలర్ట్‌గా ఉం డాలని వాతావరణ శాఖ సూచించింది. బంగాళాఖాతంలో ఏర్పడిన ఉపరితల ఆవర్తనాలతో వచ్చే మూడు రోజులు వర్షాలు కురుస్తాయని వెల్లడించింది.

ముషీరాబాద్ నియోజకవర్గంలో బిఆర్ఎస్, బిజెపి ఖాళీ అవడం ఖాయం

చిక్కడపల్లి, నవంబరు 23 ప్రభాతవార్త:

త్వరలో ముషీరాబాద్ నియోజకవర్గంలో బిఆర్ఎస్, బిజెపి పార్టీలు ఖాళీ అవడం ఖాయమని టిపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్, ముషీరాబాద్ కాంగ్రెస్ అభ్యర్థి ఎం.అంజన్‌కుమార్‌యాదవ్ వ్యాఖ్యానించారు. ఆ పార్టీలో వర్గ విభేధాలు, ఘాషణలు, సొంత పెత్తనాలు జీర్ణించుకోలేకనే కాంగ్రెస్ పార్టీలో చేరేందుకు క్యూకడుతున్నారని అన్నారు.

బిజెపి మహాంకాళి జిల్లా ఉపా ధ్యక్షురాలు, మాజీ కార్పొరేటర్ జి.అరుణజయేందర్‌తో పాటు ఆ పార్టీ సీని యర్ నేతలు జి.జయేందర్ బాబు, జిల్లా కార్యవర్గసభ్యులు ఆర్.కె. శ్రీనివాస్‌ముదిరాజ్, యువజన విభాగం నాయకులు శ్రీనాథ్, శిశుకుమార్, జె.సురేశ్ తదితరులు బిజెపి పార్టీకి రాజీనామా చేసి కాంగ్రెస్ తీర్థం పుచ్చు కున్నారు. ఈ సందర్భంగా జవహర్‌నగర్‌లో జరి గిన కార్యక్రమంలో వీరంతా అంజన్‌కుమార్ యాదవ్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నేతలు జి.జగదీశ్ బాబు, జి.సురేందర్, మారిశెట్టి నర్సింగరావు, శీలం సత్యనారాయణ, బాబ్జీ తదితరులున్నారు.


అంజన్‌కుమార్‌యాదవ్‌ను సత్కరిస్తున్న దృశ్యం

ఓటరు మదిలో ఏముందో..!

- అభ్యర్థులకు అంతుచిక్కని వైనం
- ఎన్నికలకు ఆరు రోజుల సమయమే
- దూకుడు పెంచిన పార్టీలు
- సై అంటే సై అంటున్న బిఆర్ఎస్, కాంగ్రెస్, బిజెపిలు

హైదరాబాద్ నవంబరు 23 ప్రభాతవార్త

ఎన్నికల వేళ.. ఓటరు దేవుళ్లను ప్రసన్నం చేసుకునేం దుకు రాజకీయ పార్టీలు తంటాలుపడుతున్నాయి. ఓటరు మదిలో ఏముందో అర్థంకాక అయో మయానికి గురవుతు న్నాయి. రోడ్డు షోలు, బహిరంగ సభలకు హాజరైన జనంతో నాయకులు ప్రత్యే కంగా మాట్లాడిస్తున్నారు. ఏ పార్టీ ఈ ఎన్నికల్లో గెలుస్తుంది? ఏ అభ్యర్థికి ఓట్లు ఎక్కువగా వస్తాయి? అని అడిగితే ఓటర్లు తెలివిగా సమా ధానం చెబుతున్నారు. ముందుగా అడిగిన వ్యక్తినే వ్యక్తి గత, పార్టీ వివరాలు ఆరా తీసి అనంతరం ఆ పార్టీయే గెలుస్తుందని చెప్పి తప్పించుకుంటున్నారు. దీంతో ఓటరు నాడి పట్టుకోవడం కష్టంగా మారిందని నాయకులు వాపో తున్నారు. ఆరురోజుల సమయమే ఉండటంతో తమ శక్తి యుక్తులన్నీ కేంద్రీకరించి గెలుపే లక్ష్యంగా ముందుకు సాగు తున్నారు. ఇప్పటికే అన్నిపార్టీల అభ్యర్థులు, అనుచరులు గెలుపే లక్ష్యంగా ప్రచార కార్యక్రమాలను ముమ్మరం చేస్తున్నారు. ఉదయమే బస్తీలు, కాలనీల్లో వెళ్లి ప్రచారం చేసినా రాత్రివేళ తమ పార్టీ పరిస్థితులపై ఆరా తీస్తు న్నారు. ఓటరు మదిలో ఏముందో అర్థం కాక అయోమ యానికి గురవుతున్నాయి. ఇప్పటికే అన్ని పార్టీల అభ్య ర్థులు, అనుచరులు గెలుపే లక్ష్యంగా ప్రచార కార్యక్రమా లను ముమ్మరం చేస్తున్నారు. ఏ పార్టీ ప్రచారం జరిగినా పెద్ద సంఖ్యలో ప్రజలు హాజరవు తుండటంతో వారు ఎన్నికల్లో ఎవరికి మద్దతు తెలుపుతారో తెలియక నాయ కులు, అభ్యర్థులు తికమక పడుతున్నారు. గ్రేటర్‌లోని 24 నియో జకవర్గాల్లో బిఆర్ఎస్, కాంగ్రెస్, బిజెపి, ఎంఐఎం ప్రచారంలో దూసుకెళ్తున్నారు ఎన్నికల సమయం దగ్గర పడుతున్నా ఓటరు నాడి అర్థం కాక అయోమయంలో ఉన్నారు.

ఎన్నికలకు ఆరు రోజులే సమయం ఉండగా ఇంకా ఆయా పార్టీల్లో నాయకులు, అనుచరులు అటు నుంచి ఇటు..ఇటు నుంచి అటు మారు తుండటం అభ్యర్థులను కలవరపెడుతోంది. ప్రచారం కన్నా తమ పార్టీ నుంచి ఎదుటి పార్టీలోకి చేరికలు లేకుండా చూసుకోవడం, ఎవ రన్నా పార్టీ మారితే అవతలి పార్టీ నాయకులు తమవైపు వచ్చేలా దృష్టి పెట్టడానికే ఎక్కువ సమయం సరి పోతోందని అభ్యర్థులు వాపోతున్నారు. మీవెంటే మేము అంటూ కలిసి తిరిగిన నాయకులు, కార్యకర్తలు మరుసటి రోజే కండువాలు మారుస్తుండటంతో ఎవరిని నమ్మి వ్యూహాలు పంచుకోవాలన్నా ఒకటికి రెండుసార్లు అలో చించుకోవాల్సి వస్తోందంటున్నారు.గత శాసనసభ ఎన్నిక ల్లో ఏ పోలింగ్ బూత్‌లలో ఎన్ని ఓట్లు వచ్చాయి?.. ప్రస్తుతం ఎన్ని వచ్చే అవకాశా లున్నాయి?..బస్తీల వారి గా తమ ఓటు బ్యాంకు ఎంత? సమాజిక వర్గాల వారీగా మద్దతు ఎలా ఉండవచ్చు?నాయకుల పార్టీల మార్పుతో కలిగే నష్టం తదితర అంశాలు నాయకులు, అభ్యర్థులు అంచనా వేస్తున్నారు. ప్రత్యేకంగా కొందరికి బాధ్య తలు అప్పటించి ఎక్కడ బలంగా ఉన్నా..ఎక్కడ బలహీనపడ్డాం వివరాలు సేకరిస్తూ అందుకు అను గుణంగా వ్యూహాలు మార్చుకుంటున్నారు. ప్రధాన రాజకీయపార్టీల అభ్యర్థులు గెలుపే లక్ష్యంగా వ్యూహ ప్రతివ్యూహాలకు పదును పెడు తున్నారు. ప్రచారానికి మిగిలిన సమయాన్ని వృథాచేయకుండా ప్రజల్లోకి వెళ్తున్నారు. అలాగే గెలుపోటములను ప్రభావితం చేయగలిగిన నాయకులు, కార్యకర్తలతో టచ్‌లో ఉంటూ దిశానిర్దేశం చేస్తున్నారు. ఇతర పార్టీలు, స్వతంత్ర అభ్యర్థులుల బలాబలాలపై ఆరా తీస్తూ పోల్ మేనేజ్‌మెంట్‌పై జోరుగా మంతనాలు సాగిస్తున్నారు. అభ్యర్థులు ప్రధానంగా ఎన్నికల మంత్రాంగంపై దృష్టి సారించారు. పోలింగ్ తేదీ సమీపిస్తున్న కొద్ది ఏ పోలింగ్ స్టేషన్‌లో ఎన్ని ఓట్లు ఉంటాయి. అక్కడ ఏజెంట్లుగా ఎవరిని నియమిం చాలనే అంశంపై ఆరా తీస్తున్నారు. ఎప్పటికప్పుడు ప్రధాన అనుచరులతో క్షేత్రస్థాయిలో పరిస్థితులను బేరీజు వేస్తూ అందుకు అనుగుణంగా నిర్ణయాలను తీసుకుంటున్నారు. ఓటర్లను ప్రభావితం చేయగలిగే నాయకులకే బాధ్యతలు అప్పగిస్తూ రోజూ పరిస్థితిపై ఆరా తీస్తున్నారు. తాము గెలిస్తే చేసే పనులను ఆయా నాయకులకు వివరించి ఓటర్లకు చేరవేసేలా దిశానిర్దేశం చేస్తున్నారు.

రాష్ట్రంలో సుస్థిరమైన ప్రభుత్వం కేసీఆర్‌తోనే సాధ్యం

బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

శేరిలింగంపల్లి, నవంబర్ 23 ప్రభాతవార్త

రాష్ట్రంలో సుస్థిరమైన పాలన, బలమైన నాయ కత్వం కేసీఆర్‌తోనే సాధ్యమని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. ఆరు నెలలకోసారి ముఖ్యమంత్రిని మార్చే కాంగ్రెస్ పార్టీ కావాలో.. కంటిముందు కనిపించే సుస్థిరమైన కేసీఆర్ పాలన కావాలో ప్రజలే తేల్చుకోవాలని ఆయన వ్యాఖ్యా నించారు. శేరిలింగంపల్లి నియోజకవర్గంలో కేటీఆర్ రోడ్‌షో నిర్వహించారు. బుధవారం రాత్రి స్థానికం గా ఉన్న తారానగర్ తుల్జాభవాని దేవాలయం ప్రాంగణంలో శేరిలింగంపల్లి బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి అరికెపూడి గాంధీతో కలిసి ఎన్నికల ప్రచా రం నిర్వహించారు. తుల్జాభవాని దేవాలయం నుంచి ప్రారంభమైన కేటీఆర్ రోడ్‌షో లింగంపల్లి చౌరస్తా, చందానగర్, గంగారం, మదీనాగూడ మీదుగా ఆల్విన్‌కాలనీ చేరుకుంది. వేలాదిమంది నాయకులు, కార్యకర్తలు రోడ్‌షోలో పాల్గొని కేటీ ఆర్‌కు నీరాజనం పలికారు. అడుగడుగునా వేలాది గా కార్యకర్తలు ఉత్సాహంగా ర్యాలీలో పాల్గొన్నారు. ఈ సందర ర్భంగా బీఆర్ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ప్రజలనుద్దేశించి మాట్లాడుతూ.. తొమ్మిదేళ్ల తెలంగాణలో బీఆర్ఎస్ ప్రభుత్వం చేప ట్టిన ప్రజా సంక్షేమ పథకాలను, అభివృద్ధి పను లను ప్రజలకు వివరించారు. హైదరాబాద్ మహా నగరాన్ని కొంగ్రొత్త హంగులతో సుందరంగా తీర్చి దిద్దామని ఆయన తెలిపారు.గత కాంగ్రెస్ హాయాం లో మతకలహాలకు స్వస్థిపలికి ప్రశాంతమైన నగర జీవనాన్ని తయారు చేసుకున్నామన్నారు. నగరంలో హిందూ,ముస్లింలు ప్రశాంతంగా ఉండాలంటే బీఆర్ఎస్ రావాలన్నారు. మెట్రో రైల్‌లైన్‌ను 70 కిటో మీటర్ల నుంచి 250 కిలోమీటర్ల వరకు త్వర లో విస్తరించనున్నట్లు ఆయన వెల్లడించారు. హైద రాబాద్‌లో రెండు వందలపైచిలుకు ఉర్దూ పాఠ శాలలను నెలకొల్పటం జరిగిందని ఆయన తెలి పారు. ఎస్‌సీ, ఎస్‌టీ, మైనార్టీల అభివృద్ధికి చిత్త శుద్ధితో పనిచేస్తున్న ప్రభుత్వం కేవలం బీఆర్ ఎస్సేనని ఆయన అన్నారు. ఇటీవల సినీనటుడు రజనీకాంత్ హైదరాబాద్‌ను సందర్శించి ఇక్కడి అభివృద్ధిని గమనించి కేసీఆర్ ప్రభుత్వంపై ప్రశం సలు కురిపించారాన్నరు. అయితే రజనీకాంత్‌కు కనిపించిన అభివృద్ధి కాంగ్రెస్ కళ్లకు ఎందుకు కని పించటంలేదని ఆయన ప్రశ్నించారు. రాష్ట్రంలో విద్యుత్, నీరు,రోడ్లు, కళ్యాణ లక్ష్మీ, బస్తీ దవాఖా నాలు, ఐటీ అభివృద్ధి, ముస్లీంలకు అనేక సంక్షేమ పథకాలను చేపట్టిన ఘనత కేసీఆర్ ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. హైదరాబాద్ లో అభివృద్ధిని చూసి ప్రపంచదేశాల నుంచి సాఫ్ట్‌వేర్ సంస్థలు పెట్టుబడులు పెట్టడానికి పెద్దసంస్థలు ముందుకు వస్తున్నాయని కేటీఆర్ అన్నారు. రానున్న ప్రభు త్వంలో ఆడబిడ్డలకు మూడు శుభవార్తలు ఉన్నా యని కేటీఆర్ వెల్లడించారు. సౌభాగ్య లక్ష్మీ పథకం ద్వారా అత్తింటి కోడలికి 3వేల రూపాయల సహా యం చేస్తామని, అలాగే అత్తమ్మలకు ఆసరా పింఛ న్లను 5వేల రూపాయలకు పెంచుతున్నామని, అదే విధంగా బిఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పాటు కాగానే గ్యాస్ సిలెండర్‌ను రూ. 400 అందిస్తామన్నారు. అన్నపూర్ణ పథకం ద్వారా తెల్లరేషన్ కార్డు ఉన్న ప్రతి నిరుపేదకు సన్నబియ్యం పంపిణీ చేస్తామని, తెల్లకార్డు ఉన్న రైతు సోదరులకు ఐదు లక్షల భీమా పథకాన్ని తెలంగాణ ప్రభుత్వం కల్పిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో చేవెళ్ల ఎంపి డాక్టర్ రంజిత్‌రెడ్డి, కార్పొరేటర్లు,నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

తుల్జాభవాని దేవాలయం వద్ద రోడ్‌షోలో మాట్లాడుతున్న కేటీఆర్

కూకట్‌పల్లి బస్ డిపోలో ప్రగతి చక్ర త్రైమాసిక పురస్కారాలు

కూకట్‌పల్లి, నవంబర్ 23, ప్రభాతవార్త

కూకట్‌పల్లి డిపోలో గురువారం ప్రగతి చక్ర త్రైమాసిక పురస్కారాల కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగగా కూకట్‌పల్లి డిపో ఏసీపీ వేణుగోపాల్‌రెడ్డి, ఈడి వెంకటేశ్వర్లు, కుష్‌కుష్‌ఖాన్, డిప్యూటీ ఆర్ఎంఓ కవితలు హాజరయ్యారు. కూకట్‌పల్లి డిపోలో పనిచేస్తూ ఉత్తమమైన ప్రతిభను కనబరిచిన వారికి ముఖ్య అతిథులుగా విచ్చేసినవారు త్రైమాసిక పురస్కారాలను అందజేశారు. కూకట్‌పల్లి డివిజన్‌కి ఆర్టిసి ఉద్యోగుల సమక్షంలో అవార్డులను, పురస్కారాలను అందజేశారు. కూకట్‌పల్లి డిపో మేనేజర్ ఇసాక్ బిన్ మహమ్మద్ ఆధ్వర్యంలో కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.

జ్యోతి ప్రజ్వలన చేస్తున్న ఎమ్మెల్యే వివేకానంద

అన్ని వర్గాల అభ్యున్నతే సిఎం కెసిఆర్ లక్ష్యం

ఎమ్మెల్యే వివేకానంద

జీడిమెట్ల, నవంబర్ 23, ప్రభాతవార్త: 128 చింతల్‌డివిజన్ హెచ్ఎంటి కాలనీలో జరిగిన సూర్యవంశం ఆరెకటిక సంఘం కుత్బుల్లాపూర్ శాఖ ఆధ్వర్యంలో కార్తిక వనభోజన కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే కెపి వివేకానంద ముఖ్య అతిథిగా హాజర య్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత అన్ని వార్గల ప్రజల అభ్యున్నతి కోసం కృషి చేస్తున్న ఏకైక నాయకుడు సీఎం కెసిఆర్ అన్నారు. సంక్షేమ పథకాల అమలులో ఒకరికి ముందు ఒకరికి వెనుక అవ్వవచ్చు గాని సంక్షేమ పథకాలు అన్ని వర్గాల ప్రజలకు అందించే వరకు అభివృద్ధి ఆగబోదన్నారు. మన సంక్షేమం అభి వృద్ధి కోసం కృషి చేసే నాయకుడు సీఎం కెసిఆర్‌ని ముచ్చటగా మూడవ సారి మూడవ నెంబర్‌పై ఓటు వేసి భారీ మెజార్టీతో హ్యాట్రిక్ విజయాన్ని అందించాలన్నారు. కార్యక్రమంలో అశోక్, మనోజ్‌కుమార్, సుభాష్, కె.అశోక్, మోహన్, రాము, రాంజీ, నరేష్, రాంబాబు, ఆదినారాయణ పాల్గొన్నారు.

ప్రజలు కేసీఆర్‌కు బుద్ధి చెప్పాలి : కోట నీలిమ

సికింద్రాబాద్, నవంబర్ 23 ప్రభాతవార్త : సనత్‌నగర్ కాంగ్రెస్ అభ్యర్థి కోట నీలిమ బన్సీలాల్‌పేట్ డివిజన్ పరిధిలోని సీసీనగర్, న్యూబోయిగూడ లో ఇంటింటి ప్రచారం జరిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సిఎం కేసీఆర్ ప్రభుత్వాన్ని నడపడం లేదని, వ్యాపారం జరుపుతున్నాడని ఆరోపించారు. తెలంగాణలో ఆరాచక, నియోజకవర్గంలో రౌడీల పాలన పోవాలన్నారు. తెలంగాణవస్తే మన బ్రతుకులు మారతాయనుకుంటే దుర్భ రంగా మారాయన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే మన బతుకులు బాగుపడతాయని అన్నారు. బీఆర్ఎస్ అరాచకాలను చూశామని, ఇప్పుడు కాంగ్రెస్ ఒక అవకాశం ఇవ్వాలని కోరారు.

అయోమయంలో మల్కాజిగిరి ఓటర్లు

- ఎమ్మెల్యే మైనంపల్లి, బిఆర్ఎస్ అభ్యర్థి మర్రి మధ్య నలుగుతున్న ప్రజలు
- ఎవరికి మద్దతు ఇవ్వాలనే దానిపై తర్జన భర్జన
- రెండుగా చీలుతున్న ఓటర్లు..
- దూకుడు ప్రదర్శిస్తున్న బిజెపి

అల్వాల్, నవంబరు 23 ప్రభాతవార్త: అధికార పార్టీ నుంచి ఎమ్మెల్యేగా గెలిచి నాలుగున్నర ఏళ్ళు కాలంగా స్థానికంగా సత్సంబంధాలను కొనసాగిం చడంతోపాటు నియోజకవర్గం ప్రజలకు అభివృద్ధి ని కళ్లరా చూపించిన వ్యక్తి. రాజకీయ పరిణా మాలు నేపథ్యంలో ఆయన కాంగ్రెస్ పార్టీ నుంచి బరిలో నిలవడం మరో పక్క అధికార పార్టీ నుంచి మర్రి రాజశేఖర్‌రెడ్డి పోటీ చేస్తుండడం ద్వారా ప్రజలు ఆయోమయానికి లోనువుతున్నారు. ఇద్దరి లో ఎవరికి మద్దతు తెలపాలనే దానిపై తర్జన భర్జనపడుతున్నారు. ఒకరు ఎమ్మెల్యేగా సుపరిచి తుడు కాగా అధికార పార్టీ అభ్యర్థి వ్యక్తి కొత్త అయినా బిఆర్ఎస్ పార్టీని అభిమానించే ఓటర్లుకు ఈ పరిణామాలు ప్రాణ సంకటంగా మారాయి. కాంగ్రెస్, బిఆర్ఎస్ మధ్య ఓటర్లు చీలి పోయే పరిస్థితి మల్కాజిగిరిలో స్పష్టంగా కనపడుతోంది. ఇరు పార్టీలు నడుమ అయోమయానికి లోనవు తున్న ఓటర్లు భారతీయ జనతాపార్టీ వైపు మొగ్గు చూపే అవకాశాలు లేకపోలేదు. ఇద్దరిని కాదనలేని పరిస్థితిలో కమలంపై ఓటువేయడానికి సిద్ధప డుతున్నట్లు విశ్వసనీయ సమాచారం. మల్కాజి గిరి, అల్వాల్ సర్కిళ్ళ పరిధిలో పార్టీకి బలమైన ఓటు బ్యాంకు ఉంది. అల్వాల్‌లో బుధవారం తమిళనాడు పార్టీ అధ్యక్షుడు అన్నామలై రోడ్డు షోకు విశేష స్పందన కనిపించింది. రోడ్‌షోలో ఎంఆర్‌పిఎస్, జనసేన కార్యకర్తలు పాలు పంచు కోవడం బిజెపికి బలాన్ని చేకూరుస్తుంది. ఇక కాంగ్రెస్ బిఆర్ఎస్ మధ్య తీవ్రమైన పోటీ నియో జక వర్గంలో కనపడుతోంది. ఇరు పార్టీలులోని కార్పొరేటర్లు పార్టీ శ్రేణులు ఒకప్పుడు కలిసి తిరి గినవారే కావడం విశేషం. ఎమ్మెల్యే కాంగ్రెస్‌లోకి వెళ్ళగానే బిఆర్ఎస్ నేతలు కార్యకర్తలు కొంత శాతం ఆయనవెంట వెళ్లారు. మైనంపల్లికి కాంగ్రెస్ పార్టీ శ్రేణులు పూర్తి స్థాయిలో కాకున్నా సీనియర్లు జత కలిశారు. ఇది ఆయనకు కలిసి వచ్చే అంశం, బిఆర్ఎస్‌కు చెందిన అధిక మంది కార్పొరేటర్లు నేతలు కార్యకర్తలు మర్రికి మద్దతుగా ఉన్నారు. అధికార పార్టీ కావడం ప్రతిపక్షంలోకి వెళితే భవి ష్యత్తు ఎలా ఉంటుందనే కోణంలో వారు బిఆర్ఎస్‌లో ఉండి పోయారు. ఇదే నేడు ఓటర్లు లో గందరగోళానికికారణంగా మారింది. కాంగ్రెస్, బిఆర్ఎస్ నుంచి పోటీలో ఉన్న ఇద్దరిలో ఒకరు ఎమ్మెల్యే కాగా మరోకరు పార్టీపరంగా ఉన్న అనుబంధంతో ముడిపడి ఉన్న వ్యక్తి. పార్టీలకు అతీతంగా ఎమ్మెల్యే మైనంపల్లిని అభిమానించే వ్యక్తులు అధికంగానే ఉంటారు.ఎమ్మెల్యేకు సొంత ఇమేజ్ అన్నది ఉంది. ఏ పార్టీలో ఉన్నా నెగ్గుకుని రాగలరనే పేరు ఆయనకు సొంతం. మల్కాజిగిరి నియోజకవర్గంలో కాంగ్రెస్ కంటే బిజెపి బలమైన శక్తిగా ఉందనడంలో ఎటువంటి సందేహం లేదు. అసెంబ్లీ ఎన్నికలు ప్రతిసారి రెండవ స్థానంలో బిజెపి నిలవగా కాంగ్రెస్ మూడవ స్థానానికి పరి మితం అయ్యింది.మైనంపల్లి కాంగ్రెస్‌లోకి రాగానే పార్టీకి కొండంత బలం చేకూరిందనే చెప్పాలి. కాంగ్రెస్ బిఆర్ఎస్ నువ్వా నేనా అనే స్థాయిలో పోటీ పడుతున్నాయి. బిఆర్ఎస్‌లో ఉండగా మైనంపల్లి వెంట నడిచిన ఓటర్లు నేడు ఎటువైపు మొగ్గు చూపుతారనేది మిలియన్ డాలర్ ప్రశ్నగా మారింది. కాంగ్రెస్‌తో పాటుగా బిఆర్ఎస్ ఓట్లు ఎంతో కొంత శాతం ఆయనకు పడే అవకాశాలు ఉన్నాయి. ఇదిలా ఉంటే మర్రి రాజశేఖర్ రెడ్డి సంక్షేమ పథకాలు అభివృద్ధిపై ఆదార పడాల్సిన పరిస్థితి. నియోజకవర్గంలో బిఆర్ఎస్ పార్టీకి బల మైన క్యాడర్ ఉంది. ఎమ్మెల్యే మైనంపల్లి కాంగ్రెస్ అభ్యర్థిగా నిలిచినకారణంగా నష్టం పార్టీకి కచ్చితం గా ఉంటుంది. కారుగుర్తు పథకాలే పార్టీని ఒడ్డుకు చేర్చాల్సిన పరిస్థితి. మల్కాజిగిరిలో అధికార పార్టీ కార్పొరేటర్లుపై ప్రజాగ్రహం కనిపిస్తోంది. ఒకరిద్దరు మినాహాయిస్తే వారు పార్టీకి మైనస్ అనే చెప్పాలి. బిఆర్ఎస్ ప్రభుత్వం ఉన్న నేపథ్యంలో అధికార యంత్రాంగం అండ కూడా పార్టీకి ఉంటుంది. బిఆర్ఎస్ ఓటర్లు రెండుగా చీలితే మాత్రం పార్టీకి నష్టం చేకూరుతుంది. బస్తీలులో నేటికి పార్టీ బలంగా ఉందనడంలో ఎటువంటి సందేహం లేదు. సంక్షేమ పథకాలు అందుకున్న వారు పార్టీ పక్షాన నిలబడడానికి సిద్ధంగా ఉన్నారు. మైనంపల్లి తన వైపు తిప్పుకునే ఓట్లు గెలుపు ఓటములను నిర్ణయించనున్నాయి. గెలుపు పక్కన పెడితే మెజారిటీ పైనే తమ దృష్టి అని అధికార పార్టీ నేతలు చెబుతున్నారు. త్రిముఖంలో ముగ్గురు బలమైన నేతలు పోటీ పడుతున్న నేపథ్యంలో మల్కాజిగిరి ఓటర్లు ఎవరి పక్షాన నిలబడతారనేది ఆసక్తికరంగా మారింది.

ఎమ్మెల్యే మైనంపల్లి

మర్రి రాజశేఖర్ రెడ్డి

అన్నిపార్టీలు బిసి ముఖ్యమంత్రిని ప్రకటించాలి

-బిసి ముఖ్యమంత్రి సాధన సమితి

హైదరాబాద్, నవంబర్ 23,ప్రభాతవార్త: రాష్ట్రంలోని అన్ని ప్రధాన పార్టీలు బిసి ముఖ్యమంత్రిని ప్రకటించాలని బిసి ముఖ్యమంత్రి సాధన సమితి డిమాండ్ చేసింది. ఈమేరకు గురువారం సోమాజి గూడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సమితి అధ్యక్షులు గాలి వినోద్‌కుమార్ మాట్లాడుతూ కాంగ్రెస్, బిజెపి పార్టీలు బిసిముఖ్యమంత్రిని ప్రకటించాలని రాష్ట్రంలో బిజెపి మినహా అన్నిపార్టీలు బిసిలను మోసం చేస్తున్నాయన్నారు. కాంగ్రెస్ గెలిస్తే రెడ్డి, బిఆర్ఎస్ గెలిస్తే వెలమ, చివరికి బిఎస్‌పి గెలిచినా ఎస్‌ని ముఖ్యమంత్రి చేస్తారని కానీ రాష్ట్రంలో అధిక జనాభా కలిగిన బిసిలను ముఖ్యమంత్రి చేస్తానని బిజెపి పార్టీమాత్రమే హామీ ఇచ్చిందని కావున ఆపార్టీకి మద్దతు తెలపాలని పిలుపునిచ్చారు. బహుజనుల కోసం పుట్టిన పార్టీలు సైతం బిసిలకు తక్కువ సీట్లు కేటాయించాయని, బిసిసమాజం ఈఅవకాశాన్ని వాడుకోవాలని, ఈఎన్నికల్లో పార్టీలకు అతీతంగా అగ్రకులస్తులను ఓడించి బిసిలను గెలిచించాలని కోరారు. ఈకార్యక్రమంలో ఆయనతోపాటు చొప్పరిశంకర్ ముదిరాజ్, పాల్గొన్నారు.

పేద విద్యార్థులకు అండగా ఉంటాం : బిగ్‌హెల్ప్ వ్యవస్థాపకులు షేక్‌చాంద్ పాషా

హైదరాబాద్, నవంబర్ 23,ప్రభాతవార్త: ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న పేద విద్యార్థులకు ఆర్థిక సాయం అందించడంతోపాటు వారి ఉన్నతికోసం బిగ్‌హెల్ప్ కృషిచేస్తుందని సంస్త వ్యవస్థాపకులు షేక్‌చాంద్ పాషా అన్నారు. ఇప్పటివరకు 4వేల మంది విద్యార్థులకు సాయం అందించామని ..అందులో వేయిమంది వరకు ఉద్యోగాల్లో స్థిరపడినట్లు ఆయన చెప్పారు. తమసంస్థ స్థాపించి 20ఏళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా హైదరాబాద్ సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో సమావేశం ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతిఏడాది 6వతరగతి నుంచి డిగ్రీవరకు ..విద్యార్థులకు కావాల్సిన బుక్స్,స్టేషనరీ ,షూష్‌తోపాటు పాఠశాల్లో మౌళిక వసతులు కల్పించేందుకు కృషి చేస్తామన్నారు. ఈఏడాది నుంచి నిరుద్యోగులకోసం ప్రత్యేక ఉచిత శిక్షణ తరగతులను ప్రారంభించనున్నట్లు చెప్పారు. ఈశిక్షణ ద్వారా నిరుద్యోగులకు ఉద్యోగ కల్పిన కల్ప

బీఆర్ఎస్‌ను గెలిపించాలని రైతులను అభ్యర్థిస్తున్న ఎమ్మెల్యే వివేకానంద

రైతు బాంధవుడు సిఎం కెసిఆర్

ఎమ్మెల్యే కెపి వివేకానంద

పేట్ బషీరాబాద్, నవంబర్ 23, ప్రభాతవార్త : 129 సూరారం డివిజన్ షాపూర్‌నగర్ రైతుబజార్‌లనో గురువారం ఎమ్మెల్యే కెపి వివేకానంద ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత భగీరథ ద్వారా అనేక ప్రాజెక్టులు చేపట్టి నాడు బీడు బారిన భూములను సస్యశ్యామలం చేసిన అపర భగీరథుడు సీఎం కెసిఆర్ అని అన్నారు. వారు చేపట్టిన చర్యలతో సస్యశ్యామలంగా మారిన తెలంగాణాలో పంటలు, కూరగాయలు పండుతూ నేడు రాష్ట్రం దేశానికి అన్నపూర్ణగా మారిందన్నారు. షాపూర్‌నగర్ రైతు బజార్ అభివృద్ధి కొరకై ఇప్పటికే 2.50కోట్లతో రెండు భారీ షెడ్లు, సీసీ రోడ్డు, సెంట్రల్ లైటింగ్ వంటి సమస్యలకు నిధులు మంజూరయ్యాయని, అతి త్వరలో ఈ పనులకు శంకుస్థాపన చేస్తామని తెలిపారు. రైతుల కోసం, రైతు బాగు కోసం ఇంతలా ఆలోచించే అభివృద్ధి చేసే నాయకుడు సీఎం కెసిఆర్ సారథ్యంలో బిఆర్ఎస్ ప్రభుత్వాన్ని ముచ్చటగా మూడవసారి భారీ మెజార్టీతో గెలిపించేందుకు నవంబర్ 30న జరిగే ఎన్నికల్లో మూడవ నెంబర్‌పై ఓటు వేయాలని కోరారు.

ఉర్సు ఉత్సవాల పోస్టర్‌ను ఆవిష్కరించిన ఎమ్మెల్యే వివేకానంద

129 సూరారం డివిజన్ షాపూర్‌నగర్ రైతుబజార్ వద్ద జరిగిన కార్యక్రమంలో హజ్రత్ జిందా షా మదర్ ర.ఆ.భిల్లా 105వ వార్షిక ఉర్సు ఉత్సవాల వాల్‌పోస్టర్‌ను గురువారం ఎమ్మెల్యే కెపి వివేకానంద ఆవిష్కరించారు. కార్యక్రమంలో కార్పొరేటర్ మంత్రి సత్యనారాయణ, డివిజన్ అధ్యక్షులు పుప్పాల భాస్కర్, సీనియర్ నాయకులు మధుమోహన్, సిద్ధిక్, ఫెరోజ్, చోటు బాబా, అమీర్ అలీఖాన్, మోయిజ్, అన్ను మధు పాల్గొన్నారు.

కెసిఆర్ తెలంగాణకు చేసిందేమి లేదు..

కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి బండి రమేష్

ప్రచారంలో పాల్గొన్న బండి రమేష్

కూకట్‌పల్లి, నవంబర్ 23, ప్రభాతవార్త : రాబోయే ఎన్నికల్లో నిలిచేది గెలిచేది కాంగ్రెస్ అని ఇంటింటికి ప్రచారంలో బండి రమేస్ వ్యాఖ్యలు చేశారు. కూకట్‌పల్లి నియోజకవర్గంలో కాంగ్రెస్ గెలుపే లక్ష్యంగా ప్రజా సమస్యలపై పోరాటమే ధ్యేయంగా కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ అభ్యర్థి బండి రమేష్ సతీమణి లకుమాదేవి సతీ సమేతంగా అయ్యప్పస్వామి గుడిలో పూజలుచేసి నియోజకవర్గ అభివృద్ధి లక్ష్యంగా ఇంటింటికి ప్రచారం చేశారు. కూకట్‌పల్లి డివిజన్‌లో చేపట్టిన యాత్రకు ప్రజల నుండి మంచి స్పందన లభించింది. ఇంటింటి ప్రచారంలో ప్రజలు ఘనస్వాగతం పలికి అభినం దించారు.మహిళలు మంగళహారతులతో దీవించారు. యువత పెద్ద ఎత్తున కాంగ్రెస్ నేతకు మద్దతుగా తరలివచ్చారు. అనంతరం బండి రమేష్ మాట్లా డుతూ ఇచ్చిన హామీలలో ఏ ఒక్కటి అమలు చేయని బిఆర్ఎస్ పాలన అవసరమా అంటూ ప్రజలను అడిగారు. దళితుడిని ముఖ్యమంత్రి చేస్తాన నడం, మూడెకరాల భూమి, పేదలకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు వంటి హామీలు ఇచ్చింది కెసిఆర్ కాదా అని ప్రశ్నించారు. 2004 నుంచి 2014 వరకు సాగిన కాంగ్రెస్ పాలనే బంగారమని, కెసిఆర్ బంగారు తెలంగాణ పాలన బూటకమని తేలిపోయిందన్నారు. కార్యక్రమంలో నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ కో ఆర్డినేటర్ డాక్టర్ సత్యంశ్రీరంగం, సీనియర్ నాయకులు గొట్టిముక్కల వెంకటేశ్వరరావు, నాగరాజు, మహిళా నాయకులు రమాదేవి, సరోజిని, కవిత, రమేస్, మధు, కార్యకర్తలు పాల్గొన్నారు.

నిరంతరం ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి

లాలాపేట్‌లో నిర్వహించిన ప్రచారంలో పాల్గొన్న పద్మారావుగౌడ్

డిప్యూటీ స్పీకర్, బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పద్మారావుగౌడ్

తార్నాక, నవంబర్ 23 ప్రభాతవార్త: సికింద్రాబాద్ నియోజక వర్గంలో హెల్త్‌సెంటర్ల నిర్మాణం, జూనియర్ డిగ్రీ కళాశాల భవనాల నిర్మాణానికి కోట్లాది రూపాయలు మంజూరు చేయించానని డిప్యూటీ స్పీకర్ పద్మారావు గౌడ్ పేర్కొన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా అభ్యర్థి పద్మారావుగౌడ్ డిప్యూటీ మేయర్ శ్రీలతశోభన్‌రెడ్డి, నాయకులు, కార్యకర్తలతో కలిసి తార్నాక డివిజన్‌లో విస్తృతంగా పర్యటించి ఓటును అభ్యర్థించారు. అభ్యర్థి పద్మారావుగౌడ్ ఇంటింటికి తిరిగుతూ పాదయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా పద్మారావుగౌడ్ మాట్లాడుతూ రాజకీయాలకు అతీతంగా నిరంతరం ప్రజా సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తున్నామన్నారు. మాణికేశ్వరీనగర్ బస్తీలో ఎలాంటి సమస్య ఎదురైనా ఆసుపత్రిని నిర్మించి తీరుతామన్నారు. ఆసుపత్రి స్థలం కోసం ఇప్పటికే ఓయూ కౌన్సిల్లో మినిట్స్‌లో పెట్టినట్లు తమ దృష్టికి వచ్చిందన్నారు. మాణికేశ్వరీనగర్ బస్తీ నుంచి సితాఫల్ మండికి ఆర్‌యూబీ నిర్మాణం చేస్తామని చెప్పారు. ఇప్పటికే తుకరాంగేట్ ఆర్‌యూబీ నిర్మించామని, మల్టీపర్పస్ హాళ్ల నిర్మాణం, స్విమ్మింగ్‌పూల్ నిర్మాణం, ఆసుపత్రుల నిర్మాణం చేయిస్తామన్నారు. ఈ సందర్భంగా సితాఫల్ మండి డివిజన్ తెదేపా అధ్యక్షుడు జీ.వీ కృష్ణ నేతృత్వంలో తెదేపా కార్యకర్తలు పద్మారావు గౌడ్ సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ సామల హేమ, నాయకులు వంజరి ముత్తయ్య, సునిల్ ముదిరాజ్, కృష్ణ స్వామి, వేణుగోపాల్ రెడ్డి, స్టాలిన్, రాజేష్ వైశ్నవ్, స్మిత కోటేష్, వార్డు మెంబర్ యాదగిరి, గుండెల్లి మధుకర్, వంజరి వెంకటేష్, శివ,సాగర్‌తో పాటు పలువురు పాల్గొన్నారు.

కులగణన చేపట్టే కాంగ్రెస్ పార్టీకే మా మద్దతు

సైఫాబాద్, నవంబరు 23 ప్రభాతవార్త: దేశంలోని అన్ని రాష్ట్రాలలో కులగణన చేపట్టి బిసిల రిజర్వేషన్‌ల శాతాన్ని పెంచుతామనే పార్టీకే బిసిల మద్దతు ఉంటుందని ఆల్ ఇండియా ఓబిసి రైట్స్ ప్రొటెక్షన్ ఫోరం అధ్యక్షుడు ఆళ్ల రామకృష్ణ, ఆల్ ఇండియా ఓబిసి స్టూడెంట్ అసోసియేషన్ జాతీయ అధ్యక్షుడు జి.కిరణ్‌కుమార్ ప్రకటించారు. బీహార్ రాష్ట్రంలో కులగుణన చేసి ఎస్సీ, ఎస్టీ,బిసిల రిజర్వేషన్‌లను 65 శాతానికి పెంచడం ఒక చారిత్రాత్మక ఘట్టమని దీనిని స్ఫూర్తిగా తీసుకుని తెలంగాణలో కులగణన చేపట్టి రిజర్వేషన్‌లు పెంచాల్సిన బాధ్యత రానున్న ప్రభుత్వంపైన ఉందని గురువారం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు గుర్తుచేశారు. ఈ సందర్భంగా వారు ఓబిసి డిక్లరేషన్‌ను ఆవిష్కరించారు. బిజెపి రెండు నాల్కుల దోరణి అవలింబిస్తున్నదని, తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వ వ్యతిరేక ఓట్లు చీలకుండా కృషి చేస్తున్నామని, ఇందులో భాగంగా కాంగ్రెస్‌పార్టీకే రాష్ట్రంలోని కోట్లాది మంది బిసిల ఓట్లు

ఓట్లు తప్ప సమస్యలు పట్టించుకోని ప్రతిపక్షాలు

మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్

మాట్లాడుతున్న మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్

సికింద్రాబాద్, నవంబర్ 23 ప్రభాతవార్త : కాంగ్రెస్, బీజేపీలకు ప్రజల ఓట్లు కావాలి తప్ప సమస్యలను పట్టించుకోరని సనత్‌నగర్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి తలసాని శ్రీనివాస్ యాదవ్ విమర్శించారు. బన్సీలాల్‌పేట్ డివిజన్ బోయిగూడలోని మసీద్ వద్ద ముస్లింలు నిర్వహించిన ఆత్మీయ సమావేశానికి ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల సమయంలో మాత్రమే వారికి ప్రజలు గుర్తుకువస్తారని ధ్వజమెత్తారు. 55 సంవత్సరాలపాటు కేంద్రంలో, రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఏం చేసిందో చెప్పగలరా అని ప్రశ్నించారు. తిరిగి ఇప్పుడు ఏ ముఖం పెట్టుకొని ఓట్లకోసం వస్తున్నారని అన్నారు. సిఎం కేసీఆర్ నాయకత్వంలోని ముస్లింల అభివృద్ధికి పలు కార్యాక్రమాలను నిర్వహిస్తుందని తెలిపారు. ఈ కార్యాక్రమంలో కార్పొరేటర్ హేమలత, జిలానీ, ఉమర్, ఇషాక్, ఇజాజ్, తాహేర్, ఖాజా, ఖురేషీ, ఆయూబ్, వహీం పాల్గొన్నారు.

మళ్లీ అధికారంలోకి వస్తాం...

బేగంపేట నవంబరు 23, ప్రభాతవార్త : మళ్లీ అధికారంలోకి వస్తాం, అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు యధావిధిగా కొనసాగిస్తామని సనత్‌నగర్ ఎమ్మెల్యే అభ్యర్థి, మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. గురువారం సనత్‌నగర్ నియోజకవర్గం పరిధిలోని రాంగోపాల్‌పేట డివిజన్ లోని కాచిబౌలి, గైదిన్‌బాగ్, నల్లగుట్ట టుబాకో బజార్, కటిక బస్తీలలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. వర్షం కురుస్తున్నా తలసాని తన ప్రచారాన్ని కొనసాగించారు.అడుగడుగునా ప్రజలు మంత్రికి బ్రహ్మరథం పట్టారు. ఇళ్లపై నుంచి పూల వర్షం కురిపిస్తూ మహిళలు మంగళహారతులు పట్టి అభిమానాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్నివర్గాల ప్రజలు సంతోషంగా ఉండాలనే లక్ష్యంతో దేశంలో ఎక్కడా లేనివిధంగా అనేక అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తుందన్నారు. ఈ ప్రచారంలో మంత్రి వెంట సికింద్రాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం బీఆర్ఎస్ ఇంచార్జి తలసాని సాయికిరణ్‌యాదవ్, మాజీ కార్పొరేటర్లు అత్తెల్లి అరుణాగౌడ్, కిరణ్మయి, డివిజన్ అధ్యక్షుడు అత్తెల్లి శ్రీనివాస్‌గౌడ్, నాయకులు అత్తెల్లి మల్లికార్జున్‌గౌడ్, కిషోర్, సత్యనారాయణ, రాజేష్, కోటేశ్వర్‌గౌడ్, అరుణ్‌భట్, షఫీ, సతీష్ తదితరులు ఉన్నారు.

ప్రచారంలో పాల్గొన్న కూకట్‌పల్లి ఎమ్మెల్యే అభ్యర్థి మాధవరం కృష్ణారావు

మతసామరస్యానికి ప్రతీక అల్లాపూర్ డివిజన్‌వాసులు

ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

కెపిహెచ్‌బి కాలనీ, నవంబర్ 23, ప్రభాతవార్త : మతసామరస్యంతో పాటు అభివృద్ధి విషయంలో అల్లాపూర్ డివిజన్ వాసులు సహకరించడం వల్లే సాధ్యపడిందని సమస్యలు పరిష్కారమయ్యాయని బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి మాధవరం కృష్ణారావు పేర్కొన్నారు. గురువారం ప్రజా ఆశీర్వాద ర్యాలీలో పాల్గొన్నారు. అల్లాపూర్ డివిజన్‌లో ముస్లిం సోదరులు, హిందూ సోదరులు మతసామరస్యానికి ప్రతీకంగానిలుస్తూ ఆదర్శంగా ఉన్నారని ఇందుకు కారణం ముఖ్యమంత్రి అవలంభిస్తున్న విధానాలే కారణమన్నారు. అందరం కలిసి మెలిసి నేడు తెలంగాణ రాష్ట్రంలో సుఖసంతోషాలతో జీవిస్తున్నామంటే అది కేవలం బిఆర్ఎస్ పార్టీ ప్రభుత్వ విధానాలే కారణమని అన్నారు. కాంగ్రెస్ బిజెపి ఏనాడు కూడా ప్రజల సంక్షేమం గురించి ఆలోచించిన పాపాన పోలేదని ఎప్పుడూ కులమత రాజకీయాలు తప్ప వారికి ప్రజల అభివృద్ధి, శాంతి భద్రతలు అవసరంలేదని అన్నారు. దానిని పూర్తిగా ప్రక్షాళనచేసి నేడు అద్దాలు లాంటి రోడ్లు వేసి భూగర్భ పైప్‌లైన్‌తో సురక్షిత మంచినీరు అందించి పేదలకు కళ్యాణలక్ష్మి, షాదిముబారక్ వంటి సంక్షేమ పథకాలతో నేడు ఆదర్శ నియోజకవర్గంగా మారిందంటే అది కేవలం బిఆర్ఎస్ పార్టీతోనేనని, రాబోయే ఎన్నికల్లో మళ్లీ ముఖ్యమంత్రి కెసిఆర్‌ని గెలిపించుకుందామని పిలుపునిచ్చారు.

వ్యాయామ ఉపాధ్యాయుల డిమాండ్లు నెరవేర్చాలి

తెలంగాణ రాష్ట్ర ప్రైవేట్ వ్యాయామ ఉపాధ్యాయ సంఘం

హైదరాబాద్, నవంబర్ 23, ప్రభాతవార్త: రాష్ట్రంలోని 11వేలప్రైవేట్ స్కూళ్లలో పనిచేస్తున్న వ్యాయామ ఉపాధ్యాయుల డిమాండ్లను నెరవేర్చాలని తెలంగాణ రాష్ట్ర ప్రైవేట్ వ్యాయామ ఉపాధ్యాయ సంఘం డిమాండ్ చేసింది. ఈమేరకు గురువారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో అసోసియేషన్ ప్రెసిడెంట్ అజయ్‌కార్తీక్, ఉపాధ్యక్షులు మహాదేవ్ తదితరులు హాజరై ప్రసంగించారు.ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతిపాఠశాలలో పనిచేసే ఉపాధ్యాయుడికి ఈఎస్ఐ,పిఎఫ్ అమలు చేయడంతోపాటు ఉత్తమ ఉపాధ్యాయులుగా ప్రైవేట్ టీచర్స్‌ను సైతం ఎంపికక చేయాలన్నారు. ఫిజికల్ ఎడ్యూకేషన్ టీచర్స్ కొరత వలన్ల వ్యాయ విద్యలేక విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. దీంతో శారీరక మానసిక ఒత్తిడి తట్టుకోలేక విద్యపై ఆసక్తి చూపలేకపోతున్నారన్నారు. ఈకార్యక్రమంలో ప్రతినిధులు మహ్మద్ అబ్దుల్‌సమ్మద్, జార్జ్ ప్రసాద్, పాండు, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న నీలిమ

బీసీల అభివృద్ధి కాంగ్రెస్‌తోనే సాధ్యం

సనత్‌నగర్ నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ కోట నీలిమ

సంజీవరెడ్డి నగర్, నవంబర్ 23, ప్రభాతవార్త : బీసీల అభివృద్ధి, సంక్షేమం కెవలం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని సనత్‌నగర్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి డాక్టర్ కోట నీలిమ అన్నారు. గురువారం సీనియర్ కాంగ్రెస్ నాయుడు మధుగౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించిన బీసీల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమంలో డాక్టర్ కోట నీలిమ హాజరయ్యారు. ఈ సందర్భంగా డాక్టర్ కోట నీలిమ మాట్లాడుతూ బీసీలలో అనేక కులాలకు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ప్రత్యేక కార్పోరేషన్ ఏర్పాటు చేస్తామని హామి ఇచ్చారు. బీసీల అభివృద్ధికి కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో ప్రత్యేక కేటాయింపులు చేశారని ప్రకటించారు. మహిళా రిజర్వేషన్ బిల్లులు బీసీలకు ప్రత్యేక కోట ఎందుకు ప్రకటించలేదని ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో అన్ని విభాగాల్లో బీసీలకు ప్రత్యేక స్థానం, గుర్తింపు ఉంటుందని ప్రకటించారు. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు డాక్టర్ రవీందర్‌గౌడ్ మాట్లాడుతూ డాక్టర్ నీలిమకు బీసీలలోని అన్ని సంఘాలు, వర్గాలు సంపూర్ణ మద్దతు ప్రకటిస్తున్నట్లు తెలిపారు.

అనారోగ్యంతో కనక దుర్గమ్మ దేవాలయం చైర్మన్ కిషన్ మృతి

పురానాపూల్, నవంబర్ 23 ప్రభాతవార్త: హరిజన అభ్యుదయ సంఘం సలహాదారు, కనకదుర్గమ్మ దేవాలయం కమిటీ చైర్మన్ ఎం.కిషన్ అనారోగ్యంతో బాధపడుతూ గురువారం తెల్లవారుజామున మృతి చెందారు. పురానాపూల్ స్వామి వివేకనందనగర్ హరిజన అభ్యుదయ సంఘం సలహాదారులుగా, దేవాలయం కమిటీ చైర్మన్‌గా, అయ్యప్పస్వామి పాద యాత్ర దాతగా అయ్యప్ప స్వాములకు, ప్రజలకు,సేవాలను చేశారు. కొద్ది రోజుల నుంచి అనారోగ్యంతో బాధపడుతున్న ఎం.కిషన్‌ను పాతనగరం లోని ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ తుదిశ్వాస విడిచారు. ఆయన మరణవార్త విషయం తెలుసుకున్న చార్మినార్ నియోజకవర్గం మజ్లీస్ అభ్యర్థి మీర్ జుల్ఫకర్ అలీ, పురానాపూల్ డివిజన్ కార్పొరేటర్ సున్నం రాజ్‌మోహన్, బిఆర్ఎస్ నాయకులు ఎక్కాల ఆనంద్, టిడిపి పొలిట్‌బ్యూరోసభ్యులు ఎం.అరవింద్‌కుమార్‌గౌడ్, చుడీబజార్ హరిజన అభ్యుదయ సంఘం ప్రధాన కార్యదర్శి ఎం.ధర్మేందర్, డి.వెంకటేష్, హరిజన అభ్యుధ సంఘం ప్రతినిధులు ఎంపి సదానంద్, పి.శ్యామ్‌కుమార్, పి.నాగేష్, ఎంపి. భీష్మా, ప్రముఖ సంఘ సేవకులు ఎ.అర్జున్‌యాదవ్‌తోపాటు బస్తీ వాసులు ఆయన నివాసానికి చేరుకుని నివాళులర్పించారు. సామాజిక సేవలను అందించిన మేదరి కిషన్ ముగ్గురు కుమార్తెలు ఉన్నారు.

శ్రీగురునానక్ దేవ్‌జీ మహరాజ్ 554వ జయంతి సందర్భంగా ఊరేగింపులో పాల్గొన్న సిక్కు సోదర సోదరీమణులు

కళాకారులను సత్కరించుకోవడమూ కళాసేవే

రవీంద్రభారతి, నవంబరు 23 ప్రభాతవార్త : రంగస్థల కళాకారులు ప్రదర్శనలివ్వడంతో ఎంత కష్టంతో కూడుకున్నదో వారి నిజజీవితం కొనసాగడం కూడా అంతకంటే కష్టతరమైనదని, ఎన్నో ఇబ్బందులు సమస్యలతో అతలాకుతలమవుతూ తమ కళావృత్తిని సాగిస్తున్నారని, అలాంటి కళాకారులను సన్మానించుకొని కొంత ఆర్థిక సహాయం అందించి ఆదుకోవడం గొప్ప కళా సామాజిన సేవనేనని నిర్వాహక సంస్థలు ఈపనికి పూనుకోవడం ఎంతో ప్రశంసనీయమని తెలంగాణ ప్రభుత్వ సలహాదారు డా. కె.వి.రమణాచారి అన్నారు. నేడు రచయితలు నాటకాలు రాయడానికి ముందుకు వస్తుండడం హర్షించదగ్గ పరిణామమని ఆనందోత్సాహాలను వ్యక్తపరిచారు. సరసిజ థియేటర్ ఫర్ విమెన్, లేకిని రచయిత్రుల వేదిక సంయుక్త ఆధ్వర్యంలో రవీంద్ర భారతిలో అత్తలూరి విజయలక్ష్మి రచన, కుసుమ సుధాకర్ దర్శకత్వం, ఓరుగల్లు శారదా నాట్య మండలి నిర్వహణలో జరిగిన మహానటుడు నాటక ప్రదర్శన ప్రారంభోత్సవ సభకు ముఖ్యఅతిథిగా విచ్చేసిన తెలంగాణ ప్రభుత్వ సలహాదారు డా. కె.వి.రమణాచారి, విశిష్ట అతిథులు దేవిరెడ్డి రామకోటేశ్వరరావు, సుద్దాల అశోక్‌తేజ, బి.ఎం.రెడ్డి, శిరోమణి వంశీరామరాజు, అత్తలూరి విజయలక్ష్మి, నస్రీన్ తదితరులతో కలిసి జ్యోతిప్రకాసనంచేసి నాటక ప్రదర్శనను ప్రారంభించి ముందుగా ప్రముఖ రంగస్థల కళాకారులు రజనీ శ్రీకళ, సురభి లలిత, ఏ.కె.శ్రీదేవి, జ్యోతిరాజ్ భీశెట్టి, పొత్తూరి విజయలక్ష్మితోపాటు మహానటుడు నాటక ప్రదర్శనలోని నటీనటులు, దర్శక నిర్మాత, రచయిత సాంకేతిక నిపుణులను ఘనంగా సత్కరించి నగదు బహుమతి, జ్ఞాపికలు అందజేశారు. అనంతరం మహానటుడు నాటకం అద్భుతం ప్రదర్శింపబడి ఆహుతులను అలరించింది.

తెలంగాణ ప్రభుత్వ సలహాదారు డా. కె.వి.రమణాచారి

మహానటుడు నాటకంలో ఒక దృశ్యం

కాంగ్రెస్ శ్రేణులతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్న జగదీశ్వర్‌గౌడ్

సంక్షేమానికి మారుపేరు కాంగ్రెస్ పార్టీ

శేరిలింగంపల్లి కాంగ్రెస్ అభ్యర్థి జగదీశ్వర్‌గౌడ్

సైబరాబాద్ ప్రతినిధి, నవంబరు 23 ప్రభాతవార్త : సంక్షేమానికి మారుపేరు కాంగ్రెస్ పార్టీ అని ఆ పార్టీ శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అభ్యర్థి వి.జగదీశ్వర్ గౌడ్ అన్నారు. అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా గురువారం గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని రాయదుర్గం నుంచి ఖాజాగూడ, నానక్‌రాంగూడ, గౌలిదొడ్డి, గోపన్‌పల్లి, ఎన్‌టిఆర్ నగర్ కాలనీ, లంబాడి తండా, నల్లగండ్ల వరకు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి రోడ్‌షో నిర్వహించారు. రోడ్‌షోలో జగదీశ్వర్‌గౌడ్‌తోపాటు కాంగ్రెస్ నాయకులు రఘునాథ్ యాదవ్ పాల్గొని ఎన్నికల ప్రచారం నిర్వహించారు. శేరిలింగంపల్లి మాజీ కౌన్సిలర్ సునీతాప్రభాకర్‌రెడ్డి గురువారం కాంగ్రెస్ పార్టీలో చేరగా, జగదీశ్వర్‌గౌడ్ కాంగ్రెస్ కండువాతో ఆమెను పార్టీలోకి ఆహ్వానించారు. శేరిలింగంపల్లి డివిజన్ పరిధిలోని లింగంపల్లి మార్కెట్ ప్రాంత పరిధిలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక మహిళలు మంగళహారతులతో జగదీశ్వర్‌గౌడ్‌కు స్వాగతం పలికారు. ప్రచారంలో భాగంగా జగదీశ్వర్‌గౌడ్ మాట్లాడుతూ ప్రజలకు సకాలంలో ప్రభుత్వపథకాలు అందాలంటే కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమన్నారు. కాంగ్రెస్ పార్టీ తెలంగాణలో అధికారంలోకి వచ్చిన వెంటనే పార్టీ మేనిఫెస్టోలో ప్రకటించిన 6 గ్యారెంటీ పథకాలను అమలు చేయడం జరుగుతుందన్నారు. నేడు రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీకి భారీ ఆధరణ లభిస్తుందని, కాంగ్రెస్ పార్టీకి లభిస్తున్న ఆధరనే బిఆర్ఎస్ ప్రభుత్వం మీద ఉన్న వ్యతిరేకతను తెలియజేస్తుందన్నారు. ఎవరు ఎన్ని రకాలుగా మభ్యపెట్టినా ఈ దఫా తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకువచ్చేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

బంగారు భవిష్యత్తు కోసం బిజెపిని గెలిపించాలి

- బిజెపి అభ్యర్థి తోకల శ్రీనివాస్‌రెడ్డి

ప్రజలకు అభివాదం చేస్తున్న బిజెపి అభ్యర్థి తోకల శ్రీనివాస్‌రెడ్డి

నార్సింగి, నవంబర్ 23 ప్రభాతవార్త : రాజేంద్రనగర్ నియోజకవర్గ ప్రజల బంగారు భవిష్యత్తు కోసం బిజెపిని గెలిపించుకోవాలని ఆ పార్టీ అభ్యర్థి తోకల శ్రీనివాస్‌రెడ్డి పేర్కొన్నారు. గురువారం బండ్లగూడ కార్పొరేషన్‌లోని హైదర్షాకోట్, గంధంగూడ,బైరాగిగూడ, శాఖరగుట్ట, గాంధీనగర్ కాలనీ, శివసాయినగర్, సుబ్రహ్మణ్యస్వామి కాలనీలలో భారీ రోడ్‌షో నిర్వహించారు. ఈ రోడ్‌షోకు అడుగడుగునా ప్రజలు బ్రహ్మరథం పట్టారు. మహిళలు మంగల హారతులు పట్టి విజయీభవ అంటూ దీవించారు. ఈ సందర్భంగా తోకల శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ ఒక్కసారి ఎమ్మెల్యేగా అవకాశం ఇచ్చి చూడండి, నిరంతరం ప్రజల మధ్యనే ఉంటూ వారి ఇబ్బందులను దూరం చేస్తూ, రాజధాని హైదరాబాద్‌కు ధీటుగా రాజేంద్రనగర్‌ను అభివృద్ధి చేసి చూపిస్తానని స్పష్టం చేశారు. నియోజకవర్గంపై నాకు పూర్తి అవగాహనఉందని, ఎక్కడెక్కడ ఎలాంటి సమస్యలతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు? వాటిని దూరం చేసేందుకు ఏ శాఖకు వెళ్లాలి? ఎలా అదనపు నిదులు తీసుకురావాలి? అన్న విషయాలపై సమగ్ర నివేదిక తయారు చేశానని తెలిపారు. నన్ను ఎమ్మెల్యేగా గెలిపిస్తే ప్రధాని నరేంద్రమోడీ అందిస్తున్న సుపరిపాలన, అవినీతిరహితపాలనను రాజేంద్రనగర్ ప్రజలకు అందించేందుకు కష్టపడతానని తోకల పేర్కొన్నారు. ప్రకాశ్‌గౌడ్ అవనీతి, కబ్జాల చిట్టా మొత్తం నా దగ్గర ఉందని, డాక్యుమెంట్లతో సహా నిరూపిస్తానని స్పష్టం చేశారు. మణికొండలో బుధవారం రాత్రి నిర్వహించిన రోడ్‌షో, ప్రచారాలకు సైతం ప్రజలు బ్రహ్మరథం పట్టారు. ఎక్కడికెళ్లినా ప్రజలంతా బిజెపి బిజెపి అంటూ ఎగబడుతున్నారని, రాజేంద్రనగర్‌లో ఈ సారి బిఆర్ఎస్‌కు భంగపాటు తప్పదని పేర్కొన్నారు. ఈ రోడ్‌షోలలో బిజెపి సీనియర్ నేతలు మహాలింగంగౌడ్, నరేందర్‌రెడ్డి, మల్లారెడ్డి, బీరప్ప, మహేష్ యాదవ్, నవీన్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

చేసిన అభివృద్ధిని చూసి గెలిపించండి

- రాజేంద్రనగర్ బిఆర్ఎస్ అభ్యర్థి టి.ప్రకాశ్‌గౌడ్

రాజేంద్రనగర్‌లో జరిగిన రోడ్‌షోలో పాల్గొన్న టి.ప్రకాశ్‌గౌడ్

నార్సింగి, నవంబర్ 23 ప్రభాతవార్త : పదిహేనేళ్లుగా చేసిన అభివృద్ధిని చూసి భారీ మెజారిటీతో గెలిపించండి అని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే, బిఆర్ఎస్ అభ్యర్థి టి.ప్రకాశ్‌గౌడ్ పేర్కొన్నారు.గురువారం రాజేంద్రనగర్ డివిజన్ పరిధిలోని వెంకటేశ్వర దేవాలయం, బుద్వేల్ ఎక్స్‌టెన్షన్, పాత మున్సిపల్ కార్యాలయం, ఎన్‌పిటిఐ క్రాస్‌రోడ్డు, ఉప్పరిపల్లి క్రాస్‌రోడ్డు, కోర్టు, ఏజీ కాలనీ, బీరప్ప దేవాలయం, శివరాంపల్లి ప్రాంతాలలో బిఆర్ఎస్ నేతలు ఇంటింటి ప్రచారంతో పాటు భారీ రోడ్‌షో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఐదేళ్లు ఇళ్లకు పరిమ

జింబోను సత్కరించిన శివారెడ్డి, చెన్నయ్య, గౌరీశంకర్

బహుముఖి ప్రజ్ఞాశాలి జింబో

తెలంగాణ సారస్వత పరిషత్తు అధ్యక్షుడు ఆచార్య ఎల్లూరి శివారెడ్డి

నాంపల్లి, నవంబరు 23 ప్రభాతవార్త : వృత్తిరీత్యా న్యాయమూర్తిగా, ప్రవృత్తిరీత్యా కవి, కథారచయిత, అనువాదకుడుగా తెలుగు భాషకు విశేషమైన సేవలందిస్తున్న మంగారి రాజేందర్-జింబో బహుముఖ ప్రజ్ఞాశాలి అని తెలంగాణ సారస్వత పరిషత్తు అధ్యక్షుడు ఆచార్య ఎల్లూరి శివారెడ్డి సారస్వత పరిషత్తు ఆధ్వర్యంలో డా. దేవులపల్లి రామానుజరావు కళామందిరంలో నేను నా రచనలు శీర్షికన తమ జీవితం, సాహిత్య జీవితంపై నిర్వహిస్తున్న ప్రసంగ కార్యక్రమంలో అధ్యక్షోపన్యాసంలో అన్నారు. అనంతరం జింబో తన స్వీయ జీవితం, రచనల గురించి తెలుపుతూ వేములవాడలో జన్మించిన తనకు తండ్రే ఆదర్శమన్నారు. మనిషిని మనీషియా మలచడంలో సాహిత్యం ఎంతగానో తోడ్పడుతుందని, సాహిత్యం సాధించే ప్రయోజనం అదేనన్నారు. వృత్తిరీత్యా చట్టాల గురించి, న్యాయ వ్యవస్థ గురించి అందరికీ తెలిసేలా వ్యాసాలు రచించానని, సాహిత్యంలో అవే అంశాలు కథావస్తువుగా చేసుకున్నట్లు జింబో వివరించారు. పరిషత్తు ప్రధాన కార్యదర్శి డా. జె.చెన్నయ్య సభకు స్వాగతం పలుకగా ఆచార్య టి. గౌరీశంకర్ విశిష్ట అతిథిగా పాల్గొన్నారు. చివరిగా రాజేందర్ జింబోను ఘనంగా సత్కరించారు.

ఎరుకల జాతి కాంగ్రెస్‌కే మద్దతు, 7 లక్షల ఓట్లు వేస్తాం

మాట్లాడుతున్న యాదగిరి, చిత్రంలో రఘు తదితరులు ఉన్నారు

సైఫాబాద్, నవంబరు 23 ప్రభాతవార్త: ఆది నుంచి ఎరుకల జాతి సంక్షేమం కోసం కృషి చేసిన కాంగ్రెస్ పార్టీకే ఈ అసెంబ్లీ ఎన్నికల్లో మద్దతు ఇస్తున్నామని తెలంగాణ ఏకలవ్య ఎరుకుల సంఘాల జెఎసి ప్రకటించింది. దశాబ్దాకాలంగా బిఆర్ఎస్ ప్రభుత్వం ఎరుకల జాతికి ఏమి చేయలేకపోయిందని జెఎసి ఆరోపించింది. గురువారం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో జెఎసి రాష్ట్ర ముఖ్య సలహాదారు సుల్తాన్ యాదగిరి, తెలంగాణ ప్రదేశ్ ఎరుకల సంఘం సంయుక్త కార్యదర్శి బి.రఘు తదితరులు మాట్లాడుతూ 1976లో కాంగ్రెస్ ప్రభుత్వం ఎరుకల జాతిని ఎస్టీ జాబితాలో చేరి ్చంచి రిజర్వేషన్‌లు కల్పించి రాజకీయ పునరావాసం కల్పించి విద్యా, ఉద్యోగ, ఆర్థిక, సామాజిక, రాజకీయ రంగాలలో ఆదుకుందని గుర్తు చేశారు. ఎరుకల జాతి ఆర్థికాభివృద్ధి కోసం కాంగ్రెస్ పార్టీ ఫైనాన్స్ కార్పోరేషన్ ఏర్పాటు చేసి ప్రతి ఏడాది 500 కోట్లు కేటాయిస్తామని ఈ మేరకు హామీ ఇచ్చిందని, బిఆర్ఎస్ ప్రభుత్వం ఎస్టీలకు 10 శాతం రిజర్వేషన్‌లు కల్పిస్తామని హామీ ఇచ్చి మోసం చేసిందని ఆరోపించారు. బిఆర్ఎస్ పార్టీ పదేళ్ళలో ఏరుకల జాతికి ఎంఎల్ఎ, ఎంపి, ఎంఎల్‌సి, చివరికి కార్పోరేటర్‌గా కూడా చేయలేకపోయిందని వారు ఆరోపించారు. రాష్ట్రంలో 7 లక్షల మంది ఎరుకల జాతి ఓట్లు ఉన్నాయని, కా ంగ్రెస్ పార్టీకి ఓట్లు వేసి గెలిపిస్తామని వారు స్పష్టం చేశారు. ఈ సమావేశంలో జెఎసి నాయకులు రాధాకృష్ణ, బుడ్డ సత్యనారాయణ, పాండు తదితరులు పాల్గొన్నారు

ప్రజా ఆశీర్వాద సభ సక్సెస్

రంగారెడ్డి జిల్లా ప్రతినిధి హైదరాబాద్, నవంబర్ 23ప్రభాతవార్త : వర్షాన్ని సైతం లెక్కచేయకుండా తరలివచ్చి మహేశ్వరం నియోజకవర్గ ప్రజా ఆశీర్వాద సభ విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి మహేశ్వరం నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి, విద్యాశాఖ మంత్రి సబితాఇంద్రారెడ్డి ధన్యవాదాలు తెలిపారు. అంచనాలకు మించి స్వచ్ఛందంగా తరలివచ్చి సక్సెస్ చేసిన గులాబీ సైన్యానికి సబితమ్మ ధన్యవాదాలు తెలిపారు. మేయర్, ఎంపీపీ, జడ్పిటిసిలు, కార్పొరేటర్లు, కౌన్సిలర్లు, పార్టీ డివిజన్, కార్పొరేషన్, మున్సిపాలిటీలు,మండల గ్రామ కమిటిల అధ్యక్షులు, కార్యవర్గాలు, అనుబంధ సంఘాల అధ్యక్షులు,కార్యవర్గాలు, ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, వార్డు,సొసైటీ, మార్కెట,రైతుబందు, చైర్మన్లు, అధ్యక్షులు, డైరెక్టర్లుకు ధన్యవాదాలు తెలిపారు. వర్షా న్ని సైతం పట్టించుకోకుండా వచ్చి చివర వరకు ఉన్న బిఆర్ఎస్ పార్టీ నాయకులకు, కార్యకర్త లకు, ముఖ్యంగా మహిళలు, వృద్ధులు, యువత,ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు.

వెలవెలబోయిన రోహిత్‌రెడ్డి ప్రచారం

బషీరాబాద్ నవంబరు23,ప్రభాతవార్త : ఎన్నికల ప్రచారంలో ఆశించినంత జనాలు లేకపోవడంతో బీఆర్ఎస్ అభ్యర్థి పైలెట్ రోహిత్ రెడ్డి అసం తృప్తి చెందారు.గురువారం బషీరాబాద్ మండల పరిధిలోని కంసాన్‌పల్లి,గొట్టిగఖుర్ద,గొట్టిగా కలాన్, బద్లాపూర్,బద్లాపూర్ తండా,కుప్పన్ కోట్ ఆయా గ్రామాలల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ ప్రచారంలో ఆయా గ్రామాల్లో జనాలు పెద్దగా లేకపోవడంతో రోహిత్ రెడ్డి ఆయా గ్రామ నాయకులపై ఆగ్రహం వ్యక్తం చేశారు.గ్రామాలల్లో నాయకులు గట్టిగా ప్రచారాలు చేయాలని సూచించారు.

పోలింగ్ విధులను సమిష్టి బాధ్యతతో చేపట్టాలి

వికారాబాద్,నవంబర్ 23, ప్రభాతవార్త: పోలింగ్ విధులను సమిష్టి బాధ్యతతో చేపట్టాలని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి అది. కారులకు సూచించారు. గురువారం వికారాబాద్ పట్ట ణంలోని ప్రభుత్వ ఉన్నత బాలుర పాఠశాలల్లో అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ నిర్వహణపై అదర్ ప్రిసైడింగ్ అధికా రులకు (ఓపిఓ) శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. శిక్ష ణ కేంద్రాలను జిల్లా కలెక్టర్ సందర్శించిన సందర్భంగా ఏపిఓలకు ప్రక్రియపై పలు సూచనలు, సలహాలు ఇచ్చా రు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ ప్రక్రియను పారదర్శకంగా నిర్వహిం చాలన్నారు. పోలింగ్‌ను ప్రశాంత వాతావరణంలో సమ ర్థవంతంగా నిర్వహించాలన్నారు. ఎన్నికల కమిషన్ నియమావళిని అ నుసరించి విధులు నిర్వహించాలని కలెక్ట ర్ తెలిపారు. పోలింగ్ విధానంలో ఎలాంటి తప్పులు జరగకుండా జాగ్రత్తగా చేపట్టాలని కలెక్టర్ తెలిపారు. ఎన్నికల విధి నిర్వహణలో పనిచేసే అధికారులు ఎలాం టి ఒత్తిడికి లోను కాకుండా ప్రశాంతంగా అధికారులంద రూ సమన్వయంతో పని చేస్తూ పోలింగ్ ప్రక్రియ చేపట్టాలన్నారు. అధికారులు బాధ్యతాయు తంగా వ్యవహరించి పోలింగ్ సజావుగా జరిగేలా సహకరించా లని కలెక్టర్ కోరారు. ఎలాంటి చిన్న తప్పు జరిగిన అందరూ బాధ్యులవుతారని, రీపోలింగ్ కు ఆస్కారం లేకుండా జాగ్రత్తగా విధులను నిర్వహించాలని ఆయన సూచించారు. మాక్ పోలింగ్ ప్రక్రియ చాలా ప్రాముఖ్య తతో కూడినదని, మాక్ పోల్ జరిగిన తర్వాత నిర్వహిం చిన అన్ని క్లియర్ చేసి పోలింగ్‌ను చేపట్టాలని కలెక్టర్ సూచించారు. నియోజక వర్గాల్లో పోలింగ్ ప్రక్రియను పర్యవేక్షించేందుకు ఎన్నికల పరిశీలకులు పర్యవేక్షణ ఉంటుందని కలెక్టర్ తెలిపారు. ఎన్నికల్లో విధులు నిర్వ హించే అధికారులందరూ పోస్టల్ బ్యాలెట్ ద్వారా తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ తెలిపారు. ముందుగా మెరీనాట్ స్కూల్‌లో వివిధ రాజకీ య పార్టీల ప్రతినిధుల సమక్షంలో నిర్వహిస్తున్న ఈవీఎం కమిషనింగ్ ను కలెక్టర్ పరిశీలించారు. జిల్లా కలెక్టర్ తో పాటు వికారాబాద్ రిటర్నింగ్ అధికారి రాహు ల్ శర్మ, డిహెచ్ఎస్ఓ చక్రపాణి, అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి లక్ష్మీనారాయణ, ఎంపీడీవో సత్తయ్య తదితరులు ఉన్నారు.

అభివృద్ధే గెలిపిస్తుంది: అరికెపూడి గాంధీ

దండులా కదులుతున్న ఎన్నికల ప్రచారం..గాంధీకి అడుగడుగునా జననీరాజనం

శేరిలింగంపల్లి,నవంబర్23ప్రభాతవార్త

తొమ్మిదేళ్ల పాలనలో బీఆర్ఎస్ హాయాంలో చేసిన అభివృద్ధే తమను గెలిపిస్తుందని శేరిలింగంపల్లి బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి అరికెపూడి గాంధీ ధీమా వ్యక్తం చేశారు.శేరిలింగంపల్లి బీఆర్ఎస్‌పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి అరికెపూడి గాంధీ ఎన్నికల ప్రచారంలో దూసుకుపోతున్నారు. అడుగడుగునా హర్షాతిరేకాలు వ్యక్తం చేస్తూ అరికెపూడి గాంధీకి జనం నీరాజనం పలుకుతున్నారు. మహిళలు మంగళహారతులతో ఎన్నికల ప్రచారంలో స్వాగతం పలుకుతున్నారు.తనకు ఓటేసి గెలిపించాలని అభ్యర్థిస్తూ కనిపించిన ప్రతి వ్యక్తిని ఆప్యాయంగా పలుకరిస్తూ తనవైపు తిప్పుకునే ప్రయత్నం చేస్తున్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా గురువారం హఫీజ్‌పేట్ డివిజన్ పరిధిలోని ఓల్డ్ హఫీజ్‌పేట్, సాయినగర్,యూత్ కాలనీ, ప్రకాశ్‌నగర్‌కాలనీలలో బీఆర్ఎస్ శ్రేణులతో కలిసి ఇంటింటి ప్రచారం చేశారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి అరికెపూడి గాంధీ ముఖ్యమంత్రి కేసీఆర్,మంత్రికేటీఆర్ సహాయ,సహకారంతో అభివృద్ధి సంక్షేమం అనే నినాదంతో 9వేల కోట్ల రూపాయల నిదులతో నియోజకవర్గాన్ని ప్రగతిపథంలో నడిపించామన్నారు. రాబోయే ఎన్నికలలో బీఆర్ఎస్ పార్టీ విజయమే క్ష్యంగా ముందుకు వెళుతున్నామన్నారు. కేసీఆర్ నాయకత్వంలో రాష్ట్రంలోని పేదలకు అందుతున్న ప్రభుత్వ సంక్షేమ పథకాలే బీఆర్ఎస్ పార్టీకి శ్రీరామ రక్షయని అన్నారు. తెలంగాణ ప్రభుత్వం తొమ్మిదేళ్లలో చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించి ఓట్లు అడుగుతున్నట్లు ఆయన తెలిపారు. అత్యధిక మెజారిటీతో విజయం సాధించటం ఖాయమన్నారు. సబ్బండ వర్గాల ప్రజలకు ఉపయోగకరంగా కేసీఆర్ చేసిన సంక్షేమమే

ఎన్నికల ప్రచారంలో గాంధీకి నీరాజనం పడుతున్న ప్రజానికం

తమను గెలిపిస్తుందన్నారు. కేసీఆర్ భీమా ప్రతి ఇంటికి ధీమా అని, అందరికి సన్నబియ్యం, ఆసరా పెన్షన్లుపెంపు, దివ్యాంగుల పెన్షన్ పెంపు, 4వందలకే గ్యాస్ సిలెండర్ ఇవ్వడం గొప్పవిషయమాన్నరు. అర్హులైన పేదమహిళలందరికీ ప్రతి నెల 3వేల రూపాయల జీవన భృతి అందించటం జరుగుతుందన్నారు. రానున్న అసెంబ్లీ ఎన్నికలలో గెలిస్తే వచ్చే ఐదేళ్ల కాలంలో ప్రజల సంక్షేమం, అభివృద్ధి ఏం చేయబోతున్నామన్న పూర్తి ప్రణాళికను ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, పార్టీ అనుభంద సంఘాల ప్రతినిధులు, అభిమానులు పాల్గొన్నారు.

పాతబస్తీలో కిలో బంగారు ఆభరణాలను సీజ్ చేసిన పోలీసులు

చార్మినార్ పోలీసులు సీజ్ చేసిన తొంభై తులాల బంగారు ఆభరణాలు

చార్మినార్,నవంబరు 23 ప్రభాతవార్త : ఎన్నికల నియమావళి నేపథ్యంలో భాగంగా చార్మినార్ పోలీసులు గురువారం రాత్రి పాతబస్తీ మిట్టికాషేర్ ప్రాంతంలో తనిఖీలు చేస్తుండగా ఎలాంటి పత్రాలు లేకపోవటంతో ముగ్గురు వ్యక్తుల నుంచి దాదాపు కిలో బంగారు ఆభరణాలను స్వాధీనం చేసుకుని సీజ్ చేశారు.ఈ కేసుకు సంబంధించిన వివరాలను చార్మినార్ ఎసిపి రుద్రభాస్కర్ చార్మినార్ ఇన్‌స్పెక్టర్‌తో కలిసి ఏర్పాట్లు చేసిన విలేకర్ల సమావేశంలో వెల్లడించారు.పశ్చిమ బెంగాల్ ప్రాంతానికి చెందిన నసీం ఖాన్ హైదరాబాద్ పాతబస్తీ చార్మినార్ సమీపంలోని ఇరానీగల్లీలో నివాసం ఉంటున్నాడు.నసీం ఖాన్ ఇంటి వద్ద కార్మికులతో బంగారు ఆభరణాలు తయారు చేయించి షాపులకు సరఫరా చేస్తుంటాడు.కాగా ఇతని వద్ద పని చేస్తున్న పశ్చిమ బెంగాల్‌కు చెందిన మైథుల్ (30),ఫిరోజ్ వలీ (20)లు కలిసి గురువారం సాయంత్రం 79 తులాల బంగారు భరణాలను ఇరానీగల్లీ నుంచి మిట్టీకా షేర్ ప్రాంతం మీదుగా తీసుకెళ్తున్నారు.అదే సమయంలో మిట్టికాషేర్ ప్రాంతంలో తనిఖీలు నిర్వహిస్తున్న చార్మినార్ పోలీసులకు అనుమానం వచ్చి మైథుల్,ఫిరోజ్ వలీల వాహవాహనాన్ని నిలిపి తనిఖీ చేయగా వారి వద్ద 79 తులాల బంగారం ఆభరణాలు లభించాయి.బంగారం ఆభరణాలకు సంబంధించిన ఎటువంటి డ్యాక్యుమెంట్లు లేకపోవటంతో పోలీసులు స్వాధీనం చేసుకుని సీజ్ చేసి ఐటి అధికారులకు పంపించారు.కాగా ఘాన్సీబజార్‌కు చెందిన సోమనాధ్ సర్దార్‌కు చార్మినార్ సమీపంలో బంగారు దుకాణం ఉంది.సర్దార్‌సోమనాధ్ గురువారం సాయంత్రం ఎటువంటి పత్రాలు లేకుండ పది తులాల బంగారు ఆభరణాలు తీసుకెళ్తుండగా పోలీసులకు పట్టుబడ్డాడు.చార్మినార్ పోలీసులు సోమనాధ్ నుంచి బంగారు ఆభరణాలను స్వాధీనం చేసుకుని ఐటి అధికారులకు పంపించారు.విలేకర్ల సమావేశంలో చార్మినార్ డిఐ బాలస్వామితో పాటు పలువురు పాల్గొన్నారు.

ఈ నెల సిలిండర్ ధర రూ.1200, వచ్చే నెల కెసిఆర్‌ను బొందపెడితే రూ.500లే

టిపిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి తీవ్ర వ్యాఖ్యలు

చిక్కడపల్లి, నవంబరు 23 ప్రభాతవార్త: రాష్ట్రంలో ఇందిరమ్మ రాజ్యం రావాలంటే 30న జరిగే ఎన్నికల్లో సిఎం కెసిఆర్‌ను ఓటు ద్వారా బొందపెడితేనే సాధ్యమవుతుందని టిపిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి తీవ్రస్థాయిలో విరుచుకపడ్డారు. గురువారం రాత్రి నగరంలోని రామ్‌నగర్ క్రాస్‌రోడ్స్‌లో ముషీరాబాద్ కాంగ్రెస్ అభ్యర్థి ఎం.అంజన్‌కుమార్‌యాదవ్‌కు మద్దతుగా ఎన్నికల ప్రచారంలో భాగంగా జనసభ జరిగింది. ఈ సభలో కాంగ్రెస్ పార్టీ సికింద్రాబాద్ జిల్లా అధ్యక్షుడు ఎం.అనీల్‌కుమార్‌యాదవ్, మాజీ కార్పొరేటర్లు వాజీద్‌హుస్సేన్, కల్పనాయాదవ్, తెలంగాణ జనసమితి గ్రేటర్ అధ్యక్షుడు ఎం.నర్సయ్య, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేతలు అంజియాదవ్, రామ్‌నగర్ డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షుడు జోహెర్‌హుస్సేన్, కాంగ్రెస్ నేతలు మనోహర్‌సింగ్, గోనె సాల్మన్‌రాజ్, అనీల్‌యాదవ్, వీడీ.కృష్ణ, డాక్టర్ అన్సారీ, అభిషేక్‌కెన్నడీ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా బిజెపి మహిళా మోర్చ జిల్లా నాయకులు అరుణజయేందర్, ప్రఫుల్‌రాంరెడ్డి, పద్మజ తదితరులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. కాంగ్రెజ్ విజయభేరి యాత్రలో భాగంగా ముషీరాబాద్‌లో జనసభ జోరున వర్షంలో కూడా కొనసాగింది. వేలాది మంది తరలివచ్చారు. భారీ వర్షాన్ని లెక్కచేయకుండా వేలాది మంది కాంగ్రెస్ నాయకులు, అభిమానులు, అనుయాయులు, జనసందోహం మధ్య జరిగిన సభలో రేవంత్‌రెడ్డి కెసిఆర్‌పై తీవ్రంగా విరుచుపడ్డారు. మహిళలకు ప్రభుత్వ ఉద్యోగులతో సమానంగా రూ.2500 ప్రతి నెల మొదటి తేదీనే అందిస్తామన్నారు. డిసెంబరు 9న ఏర్పడబోయే ఇందిరమ్మ రాజ్యంలో ఆరు గ్యారెంటీ ఫైల్‌పై పెట్టే సంతకంలో ముషీరాబాద్ కాంగ్రెస్ అభ్యర్థి అంజన్‌కుమార్‌యాదవ్ కీలకపాత్ర పోషిస్తారని అందరి హర్షధ్వానాల మధ్య ప్రకటించారు. మహిళలకు ఆర్టీసి బస్సుల్లో ఉచిత ప్రయాణం, రూ.500లకే గ్యాస్ సిలిండర్, ఆడపిల్ల పెళ్ళికి రూ.లక్ష, తులం బంగారు, వ్యవసాయానికే కాదు గృహ అవసరాలకు 200 యూనిట్ల కరెంట్ ఉచితంగా అందజేస్తామన్నారు. కాంగ్రెస్ వస్తే రైతుబంధు రాదని కెసిఆర్ చెబుతున్నారని, కెసిఆర్ మతిపోయి మాట్లాడుతుందో...మందేసి మాట్లాడుతుందో తెలియడం లేదని, రైతుకే కాదు, భూమిలేని పేదలకు కూడా రూ.12వేలు రైతుబంధు ఇస్తామని ప్రకటించారు. విద్యార్థుల విద్యకు రూ.5లక్షలు, ఈ నెల కెసిఆర్ ఉంటే రూ.2వేలు, వచ్చే కెసిఆర్ సర్కార్‌ను బొందపెఇతే రూ.4వేలు ఇస్తామని హామీ ఇచ్చారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే ఆరు

ప్రసంగిస్తున్న టిపిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి

గ్యారెంటీలను అమలు చేసి తీరుతామని స్పష్టం చేశారు. కాంగ్రెస్ పార్టీకి ఒక్క అవకాశం ఇస్తే గతంలో ఎలా అభివృద్ధి జరిగిందో అలానే తాను దగ్గరుండి రాష్ట్రాభివృద్ధికి పట్టం కడతానన్నారు. తెలంగాణ రాష్ట్రంలో పూర్తిస్థాయిలో మార్పురావాలంటే దొరల పాలన పోవాలని, హస్తం పార్టీ అధికారంలోకి వస్తే ఆరు గ్యారెంటీలను పూర్తి స్థాయిలో అమలు చేస్తామని అన్నారు. 'మార్పు రావాలంటే-కాంగ్రెస్ రావాలని' అని ప్రజలతో రేవంత్‌రెడ్డి పలికించారు.

30వ తేదీన కెసిఆర్‌నుబొంద పెట్టిండే ఉచిత నరపయాణం చేయండి

- టిఅంజన్‌కుఆర్ అనీల్‌కుమార్‌ఆదవ్ ఎం.నర్సయ్య, టటిఎస్, మాజీ కార్పొంరేటర్ కల్పన, వాజీద్, అరుణ జయేందర్‌బాబు, మనోహర్‌సింగ్, అంజిరెడ్డి, ప్రఫుల్‌రాంరెడ్డి, డాక్టర్ అన్సారీ, అంజియాదవ్, రామ్‌నగర్ డివవిజన్ అధ్యక్షుడు జోహెర్ హుస్సేన్
- కెసిఆర్‌ను బొందపెట్టండి, సంక్షేమ పథకాలను పొందండి
- ఆరు గ్యారెంటీలు
- ఆరు గ్యారెంటీల ఫైల్‌పై సంతకం పెట్టే దాంట్లో కీలకపాత్ర పోషిస్తాడు

అంజన్‌నె గెలిపిస్తే మంత్రివర్గంలో చోటుఈ నెల కెసిఆర్ ఉంటే గ్యాస్ సిలిండర్ ధర రూ.1200, వచ్చే నెల కెసిఆర్‌ను బొందపెడితే రూ.500లకే సిలిండర్ ఇస్తామని తెలిపారు.

నగరంలో పెరిగిపోతున్న డ్రగ్స్ వినియోగం

డ్రగ్స్ బారిన పడుతున్న యువత

హైదరాబాద్, నవంబరు 23 ప్రభాతవార్త: నగరంలో చాపకింద నీరులా డ్రగ్స్ వినియోగం విపరీతంగా పెరుగుతుండడంతో యువకులు మృత్యువుబారిన పడుతున్న సంఘటనలు పెరిగిపోతున్నాయి. డ్రగ్స్ మహమ్మారి వల్ల యువత వింత చేష్టలు, నలుగురిలో ఉన్నా ఒంటరిగానే ఉండడం, పార్టీ ఏదైనా మత్తులో తూగడం వంటి సంఘట నలు విపరీతంగా పెరిగిపోతున్నాయి. పార్టీలు, పబ్‌లు ఇలా ఎక్కడైనా ఏదో ఒక స్థాయిలో డ్రగ్ వినియోగం పెరగడంతో యువత తల్లిదండ్రులు ఆం దోళన చెందుతున్నారు. ఇలా ఎక్కడైనా ఏదో ఒక స్థాయిలో డ్రగ్ వినియోగం జరుగుతోందని అంటు న్నారు. స్నేహితులతో కలిసి డ్రగ్స్ తీసుకుని వచ్చి ఇంట్లో ఒంటరి జీవితం గడుపుతున్నారు. డ్రగ్స్ వినియోగం పెరిగి వింతగా ప్రవర్తించిన సంఘటనలతో వారి తల్లిదండ్రులు భయపడి చికిత్స చేయిం చడం కోసం వైద్యుల వద్దకు పరుగులు తీసే పరి స్థితి ఏర్పడింది. ఇలాంటి కేసులు గతంలో కంటే 10 నుంచి 15శాతం పెరిగినట్లు వైద్యులు చెబుతు న్నారు. స్టిమెలెన్స్, నాన్ స్టిమెలెన్స్ అని రెండు రకాల మాదవ ద్రవ్యాలు ఉంటాయని, ఇందులో నాన్ స్టిమిలెన్స్‌లో మత్తుగా ఉంటారని, కొకైన్, ఎల్ఎస్‌డి, ఎండిఎంఏ తదితర స్టిమిలెన్స్ డ్రగ్, హెరాయిన్, కొకైన్, డైజోపియన్, గంజాయ్ తదితర వాటిని నాన్ స్టిమెలెన్స్‌గా పరిగణిస్తామని వైద్యులు చెబుతున్నారు. ఈ డ్రగ్ తీసుకోకపోతే వారిలో విత్‌డ్రాయల్ సిండ్రోమ్ చోటుచేసుకుం టాయి. ఈ విధంగా డ్రగ్ తీసుకోవడం వల్ల నిద్ర పట్టదని, కడుపులో నొప్పి, కాళ్ళు చేతులు వణక డం, విరేచనాలు, బిగ్గరగా ఏడవడం, నోట్లో నుంచి నీరు కారడం వంటి ఇబ్బందులను ఎదుర్కొంటారు. స్టిమెలెన్స్ డ్రగ్స్ వల్ల వేగంగా గుండె స్పందనలు పెరుగుతాయి. గుండె వైఫల్యం చెందడం,డీ హైడ్రే షన్, మూత్ర పిండాలు వైఫల్యం చెందడం, స్ట్రోక్ వంటి ఇబ్బందులు వస్తాయి. డీ హైడ్రేషన్ వల్ల చనిపోయే ప్రమాదముందని వైద్యులు వివరిస్తున్నా డ్రగ్స్‌ను ఎక్కువ డోను తీసుకునేవారికి గుండె జబ్బులు ఉంటే వారికి ఆకస్మాత్తుగా గుండెపోటు వస్తుంది. మితి మీరిన డోను వల్ల మెదడు నిస్తేజంగా మారడం, ఊపిరితిత్తులకు ఆక్సిజన్ అందకపోవ డం, చనిపోవడం వంటి ముప్పు ఉంటుందని వైద్యులు చెబు తున్నారు. చాలా రోజుల పాటు ఎక్కువ మోతాదులో డ్రగ్ తీసుకున్నవారు, సైకసిస్ గా మారుతున్నారు.

మతిమరుపు, అనుమానం వంటి ఇబ్బందులు పడుతున్నారు. నెలల తరబడి డ్రగ్ తీసుకునేవారు అస్తమానం డల్‌గా ఉంటు న్నారు. ఏదోబతకాలి. కాబట్టి బతుకుతున్నట్లు డల్ గా ఉంటారు.వారిలో ఎలాంటి మోటివేషన్, చలాకీతనం లాంటివి ఉండవు. ఇలాంటి కేసులను లైఫ్ ఏ మోటివ్ సిండ్రోమ్‌గా వ్యవహరిస్తాం. కుటుంబం లో ఎవరికైనా జీన్ ఉంటే వీడ్ మాదక ద్రవ్యాన్ని వినియోగించిన వారిలో బై పోలర్, సిజోఫినియా వంటి ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఎండిఎం డ్రగ్ వాడినవాళు అగ్రెసివ్‌గా ఉంటారు. టీనేజర్లలో ఇరిటబుల్ సిండ్రోమ్ ఉండడం, కుటుంబసభ్యులను పట్టించుకోకపోవడం,ఎవరితో సన్నిహితంగా ఉండక పోవడం వంటివి చేస్తున్నారు. ఈ రకం లక్షణాలు టీనేజర్లలో ఎక్కువగా కనిపిస్తున్నాయి. ఇలాంటి వారు చదవడంలో వెనకబడి ఉంటారు. ఏవిషయా లను పెద్దగా పట్టించుకోరు. ఇష్టాఇష్టాలు ఉండవు. ఇలాంటివి వారానికి రెండు, మూడు కేసులు వస్తున్నాయి. డ్రగ్స్ తీసుకున్న వారు ఇప్పుడు ఎక్కువ మంది వైద్యులను సంప్రదిస్తున్న కేసులు అధికంగా ఉంటాయని వైద్యులు చెబుతున్నారు.

బిజెపి నుంచి బిఆర్ఎస్‌లో చేరిన యువత

హుస్నాబాద్,నవంబరు23,ప్రభాతవార్త

హుస్నాబాద్ పట్టణానికి చెందిన 30 మంది బిజెపి నాయకులు హుస్నాబాద్ బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి,సిట్టింగ్ ఎమ్మెల్యే వొడితల సతీష్‌కుమార్ ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీలో చేరి గులాభి తీర్థం పుచ్చు కున్నారు. ఈ సందర్భంగా పార్టీత్తలోకి వచ్చిన వారికి ఎమ్మె ల్యే సతీష్‌కుమార్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి స్వాగతం పలికా రు.పార్టీలో చేరిన వారిలో పట్టణానికి చెందిన భాషవేణి వెంకటేష్, ఎర్రవెల్లి విజయ్,ఆకుల బాలయ్య, పినుకాశి మల్లయ్య,రాగుల శ్రీని వాస్‌తో పాటు తదితరులు ఉన్నారు..

బిఆర్ఎస్ తీర్థం పుచ్చుకున్న జెఎస్ఆర్ అనుచరులు

బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు,వృక్షప్రసాద దాత జన్నపురెడ్డి సురేందర్‌రెడ్డికి ఆ పార్టీ శాసనసభ్యులుగా పోటీ చేసేందుకు సీటు కేటాయించకపోవడంతో మనస్థాపానికి గురైన జెఎస్ఆర్ అను చరు లు బుర్ర రంజిత్‌గౌడ్,కడారి ప్రభాస్,గంగుల కుమార్‌తో పాటు మరికొంత మంది రాష్ట్ర మంత్రి తన్నీరు హరీష్‌రావు నిర్వహించిన రోడ్‌షోతో పాటు బుధవారం రోజున మంత్రి కెటిఆర్ భీమదేవరప ల్లిలో నిర్వహించిన రోడ్‌షోలో పాల్గొని ఎమ్మెల్యే సతీష్‌కుమార్ సమక్షంలో పార్టీ తీర్థం పుచుకున్నట్లు తెలిపారు.

అసత్యపు ప్రచారాలను ప్రజలు నమ్మవద్దు

జిల్లా ఎన్నికల పోలీస్ అబ్జర్వర్ సోనమ్ టెన్సింగ్ బూటియా

మర్కుక్/ములుగు, నవంబర్ 23 (ప్రభాతవార్త): ఈనెల 30న జరగబోయే అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా సోషల్ మీడియా లేదా మరే ఇతర సామాజిక మాద్యమాలలో ప్రచారమ య్యే అసత్యపు ప్రచారాలను ప్రజలు నమ్మవద్దని, ఎన్నికలు ప్రశాం తమైన వాతావరణంలో పారదర్శకంగా, నిష్పక్షపాతంగా నిర్వహిం చడానికి పోలీసు సిబ్బంది, అధికారులు అన్ని జాగ్రత్త చర్యలు తీసుకోవాలని జిల్లా ఎన్నికల పోలీస్ అబ్జర్వర్ సోనమ్ టెన్సింగ్ బూటియా సూచించారు. గురువారం మర్కుక్, ములుగు పోలీస్‌స్టేషన్లను సందర్శించడంతో పాటు పోలింగ్ కేంద్రాలను గజ్వేల్ నియోజకవర్గ పోలీస్ నోడల్ అధికారి ఏసిపి రమేష్, గజ్వే ల్ రూరల్ సిఐ జానకిరామ్‌రెడ్డి, మర్కుక్ ఎస్ఐ శంకర్, ములుగు ఎస్ఐ విజయ్‌కుమార్‌లతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఎన్నికల కోడ్ వచ్చిన నాటి నుండి ఈరోజు వరకు ఆయా పోలీస్‌స్టే షన్లలో బండోవర్ కేసులు, నాన్‌బెయిలబుల్ వారెంట్ ఎగ్జిక్యూ టివ్, సీజ్ చేసిన డబ్బులు, ఫ్లాగ్‌మార్చ్ తదితర వాటి గురించి అడిగి తెలుసుకున్నారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రజాస్వ

రాష్ట్రంలో రాక్షస పాలనను అంతమొందించి ఇందిరమ్మ పాలనను తీసుకురావాలి : టిపిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి



సమావేశంలో మాట్లాడుతున్న రేవంత్‌రెడ్డి, మధుయాష్కిగౌడ్ తదితరులు

వనస్థలిపురం, నవంబర్ 23 ప్రభాతవార్త: రాష్ట్రంలో రాక్షస పాలనను అంతమొందించి ఇందిరమ్మ రాజ్యం తీసుకురావడానికి ప్రతి ఒక్కరూ కంకణ బద్ధులై పని చేయాలని టిపిసిసి అధ్యక్షుడు ఎనుముల రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. వనస్థలిపురం రైతు బజార్‌లో గురువారం రాత్రి కాంగ్రెస్ నిర్వహించిన రోడ్ షోలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2018లో ఈ ప్రాంతంనుండి మల్కాజిగిరి పార్లమెంట్ సభ్యుడిగా నా గెలుపుకు ఎల్‌బినగర్‌నుండే అత్యధిక ఓట్లు రావడంతో గెలిచాలన్నారు. నాటినుండి నేటివరకు ప్రభుత్వంపై పోరాటం చేస్తూ ఎక్కడికక్కడ రాష్ట్ర ప్రభుత్వాన్ని ఎండగడుతూ త్వరలో జరుగనున్న అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా మీ ముందకు వచ్చానని తెలిపారు. ఎల్‌బినగర్ నియోజకవర్గం నుండి కాంగ్రెస్ పార్టీనుండి గెలిచినటువంటి దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి కన్న తల్లి లాంటి కాంగ్రెస్ పార్టీకి వెన్నుపోటు పొడిచి ధనార్జనకోసం బిఆర్ఎస్ పార్టీలో చేరి గెలిపించిన ప్రజల ఆశలను వమ్ము చేసారని విమర్శించారు. ఇక్కడ కాంగ్రెస్ అధిష్టానం ఎల్‌బినగర్ నియోజకవర్గ కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థిగా మధుయాష్కిగౌడ్‌ను నిలబెట్టడంజరిగిందని, పార్లమెంట్‌సభ్యుడిగా నన్ను గెలిపించినట్లుగా మధుయాష్కిగౌడ్ అత్యధిక మెజార్టీతో గెలిపించి శాసనసభకు పంపాలన్నారు. ప్రత్యేక రాష్ట్రాన్ని ఇచ్చిన సోనియాగాంధీ ఆశలను తుంగలో తొక్కి నేడు కల్వకుంట్ల కుటుంబం రాష్ట్రాన్ని దోచుకుంటూ దివాళా రాష్ట్రంగా తయారు చేసారన్నారు. బంగారు తెలంగాణ కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమవుతుందని అందుకోసం ఇందిరమ్మ 6 గ్యారంటీలను ప్రజల్లోకి తీసుకెళ్లి ప్రభుత్వం వచ్చిన వెంటనే అమలు చేయడానికి సిద్ధంగా ఉందన్నారు. కాంగ్రెస్ పార్టీనుండి గెలిచి బిఆర్ఎస్‌లోకి వెళ్లిన 12 మంది ఎమ్మెల్యే అసెంబ్లీ మెట్లు ఎక్కకుండా చూడాల్సిన బాధ్యత ప్రజలపై ఉందన్నారు. మధుయాష్కి మాట్లాడుతూ ఈ ప్రాంతవాసిగా తనకు అవకాశమిస్తే ప్రజల ఆశలను వమ్ము చేయకుండా నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తానన్నారు. అనంతరం మాజీ కౌన్సిలర్లు ఉమాశ్రీనివాస్, తదితరులు రేవంత్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. కార్యక్రమంలో కార్పొరేటర్ దర్పల్లి రాజశేఖర్‌రెడ్డి, జక్కిడి ప్రభాకర్‌రెడ్డి, మిద్దెల జితేందర్, వజీర్ ప్రకాష్‌గౌడ్, మకుటం సదాశివుడు, కుట్ల నర్సింహ్మయాదవ్, గుర్రం శ్యాంచరణ్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మన సత్తా చాటాలి – మధుయాష్కిని గెలిపించాలి : తుమ్మల... రాష్ట్రంలో అవినీతి, అరాచక పాలన రాజ్యమేలుతుందని, ప్రజలు ధైర్యంగా ముందుకు వచ్చి కాంగ్రెస్ అభ్యర్థి మధుయాష్కిగౌడ్‌ను గెలిపించాలని ఖమ్మం కాంగ్రెస్ అభ్యర్థి తుమ్మల నాగేశ్వరరావు పిలుపునిచ్చారు. వనస్థలిపురం ప్రశాంత్‌నగర్‌లో జరిగిన కమ్మసంఘం నాయకుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రం ఎవడబ్బ సొత్తు కాదని, ధైర్యంగా ముందకు వచ్చి మన సత్తా ఎమిటో చూపాలన్నారు. అనంతరం మధుయాష్కి మాట్లాడుతూ ఈ ప్రాంతబిడ్డగా మీలో ఒకరిగా సేవ చేయడానికి వచ్చానని, ఒకసారి అవకాశమిస్తే సేవకుడిలా పని చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో జక్కిడి ప్రభాకర్‌రెడ్డి, పాలడుగు సురేంద్ర, కర్నాటి కృష్ణమూర్తి, వేణుగోపాల్, యల మంచిలి భానుప్రసాద్, ప్రభాకర్, మధు, రామారావు, నలగల రవి, సాంబయ్య, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

బండారి లక్ష్మారెడ్డిని గెలిపించి అభివృద్ధికి తోడ్పడండి : కేటీఆర్

రోడ్ షోలో మాట్లాడుతున్న మంత్రి కేటీఆర్, అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి

ఎఎస్‌రావునగర్‌లో ప్రచారంలో పాల్గొన్న బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి, కార్పొరేటర్ శిరిషారెడ్డి, పావనీరెడ్డి తదితరులు

నాచారం, ఉప్పల్, నవంబరు 23 ప్రభాతవార్త : ఉప్పల్ నియోజకవర్గ అభివృద్ధికి తాను కోట్లాది రూపాల నిధులతో అభివృద్ధి చేశానని లక్ష్మారెడ్డిని గెలిపిస్తే మరింత అభివృద్ధి చేస్తానని మంత్రి కేటీఆర్ హామినిచ్చారు. లక్ష్మారెడ్డి ని గెలిపిస్తే రూ.20కోట్లవ్యయంతో ఫ్లడ్ మేనేజ్‌మెంట్ సిష్టం(వరదనీటి కాలువ) ద్వార ఉప్పల్, హబ్సిగూడలో డ్రేనేజీ వ్యవస్థను ఏర్పాటు చేయిస్తామ ని మంత్రి హామినిచ్చారు. మల్లాపూర్, ఇసీఐఎల్‌వరకు మొత్తం 250కిలోమీటర్ల మేరకు మెట్రోను పొడగిస్తామని మంత్రి పేర్కొన్నారు. ఎన్నికల ప్రచార కార్యక్రమంలో భాగంగా బీఎల్ఆర్‌కు మద్దతుగా సాయంత్రం మల్లాపూర్‌లో నిర్వహించిన రోడ్ షోలో అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డితో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి కేటటీఆర్ మాట్లాడుతూ ఉప్పల్లో మూసీ సుందరీకరణ పనులను చేపడుతామన్నారు. గత కాంగ్రెస్ హాయాంలో ఉప్పల్, మల్లాపూర్, నాచారంలో పరిశ్రమలు కరెంటు లేక మూత పడి యాజమాన్యాలు రోడెక్కారని గుర్తు చేశారు. సీఎం కేసీఆర్ వచ్చిన తరువాత నిరంతరం విద్యుత్‌ను ఇస్తున్నారని, సుస్థిర ప్రభుత్వానికి ఓటు వేయాలని విజ్ఞప్తి చేశారు. మరోసారి బీఆర్ఎస్ ప్రభుత్వం వస్తే పేదవారి కష్టాలన్ని తీరుతాయన్నారు. ఇప్పటికే లక్షా డబల్ బెడ్‌రూమ్‌లను ఇచ్చామని మరోసారి గెలిచిన తరువాత మరో లక్షఇండ్లను కట్టిస్తామని హామినిచ్చారు. సౌభాగ్యలక్ష్మి, 400లకే గ్యాస్, తెల్లరేషన్ కార్డుదారులకు సన్న బియ్యాన్ని ఇస్తామని హామినిచ్చారు. బీజేపీ ప్రభుత్వం ఉప్పల్‌లో ఒక ఫ్లైఓవర్‌ను కట్టలేకపోతుందన్నారు. తమ ప్రభుత్వం ఎన్నో ఫ్లైఓవర్లను నిర్మించిందన్నారు. కాగా వర్షాన్ని లెక్క చేయకుండా ప్రజలు, నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యల రోడ్ షోలో పాల్గొని విజయవంతం చేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు శాంతి సాయిజన్ శేకర్, పన్నాల దేవేందర్ రెడ్డితో పాటు పలువురు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేగా అవకాశమివ్వండి... అభివృద్ధి చూపిస్తా : బిఎల్ఆర్

ఉప్పల్ నియోజకవర్గంలో బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యేగా ఒక్కసారి అవకాశం ఇవ్వాలని, అభివృద్ధి ఏమిటో చేసి చూపిస్తానని బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి పేర్కొన్నారు. ఈ మేరకు గురువారం కాప్రా ఎఎస్‌రావు నగర్‌లో స్థానిక కార్పొరేటర్ శిరిషా సోమశేఖర్‌రెడ్డి, మాజీ కార్పొరేటర్ పావనీ రెడ్డి ఆధ్వర్యంలో పలు ప్రాంతాల్లో పర్యటించారు. అనంతరం లక్ష్మారెడ్డి మాట్లాడుతూ బిఆర్ఎస్‌పార్టీతోనే ఉప్పల్ అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందని, మరింత అభివృద్ధి చెందేందుకు బిఆర్ఎస్‌కు మరోసారి అవకాశం కల్పించాలని కోరారు. ఉప్పల్‌లో బిఆర్ఎస్ పార్టీ జెండా ఎగురవేస్తామన్నారు. ఈ సందర్భంగా పలు కాలనీ సంఘాల నేతలు లక్ష్మారెడ్డికి మద్దతు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ సీనియర్ నేతలు సింగిరెడ్డి సోమశేఖర్‌రెడ్డి, మాజీ కార్పొరేటర్ కొత్త రామరావు, మహిపాల్‌రెడ్డి, కుమారస్వామి పలువురు పార్టీ నేతలు పాల్గొన్నారు.

హబ్సిగూడలో బిఆర్ఎస్‌లో భారీగా చేరికలు... హబ్సిగూడ సాయిగార్డెన్ అపార్ట్‌మెంట్ అసోసియేషన్ అధ్యక్షుడు సిల్వేరు శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు రాగిడి లక్ష్మారెడ్డి పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా లక్ష్మారెడ్డి మాట్లాడుతూ బిఆర్ఎస్‌తోనే హబ్సిగూడ డివిజన్ అభివృద్ధి జరిగిందని, డివిజన్‌ను అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు తన వంతు కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా సాయిగార్డెన్ అపార్ట్‌మెంట్‌వాసులు బండారి లక్ష్మారెడ్డికి పూర్తి మద్దతు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నేతలు డా.బి.వి.చారి, కె.సోమిరెడ్డి, కాలేరు జైనవీన్, బుచ్చిరెడ్డి, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

నాచారంలో విస్తృతంగా ప్రచారం : బీఎల్ఆర్... కార్పొరేటర్ శాంతి సాయిజన్ శేఖర్ ఆధ్వర్యంలో నాచారంలో నిర్వహించిన ప్రచారానికి బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి పాల్గొని ఇంటింటికి తిరిగి తన గెలుపు కోసం కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. అదేవిదంగా కార్పొరేటర్ శాంతి సాయిజన్ శేఖర్ గడపగడపకు వెళ్లి మహిళలకు బొట్టుపెట్టి కారు గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో నాయకులు సాయిజ్ శేఖర్, రామాంజనేయులు, బాల్‌రెడ్డి, మక్బూల్, శ్రీనివాస్, నరసింహ్మ, జయమ్మతో పాటు పలువురు పాల్గొన్నారు.

కేంద్రంలోని బిజెపి ఇచ్చిన నిధులతోనే డబల్ బెడ్ రూమ్ ఇళ్లు : పురందరేశ్వరి

రోడ్ షో లో ప్రసంగిస్తున్న పురందరేశ్వరి చిత్రంలో బిజెపి అభ్యర్థి అందెల

ఎల్‌బినగర్, నవంబర్ 23 ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్రంలో రెండు పడకల ఇళ్లు నిర్మించింది కేంద్రంలోని బిజెపి ప్రబుత్వం ఇచ్చిన నిధులతోనే అనే విషయాన్ని ప్రతిఒక్కరు గుర్తుంచుకోవాలని ఆంధ్రప్రదేశ్ బిజెపి అధ్యక్షురాలు పురంధేశ్వరి పేర్కొన్నారు. ఆర్కేపురంలో మహేశ్వరం నియోజకవర్గం బీజేపీ ఎమ్మెల్యేఅభ్యర్థి శ్రీరాములుయాదవ్‌కి మద్దతుగా ఎన్నికల ప్రచారంలో భాగంగా గురువారం ఎన్టీఆర్‌నగర్, అల్కాపురి కాలనీలలో రోడ్‌షో నిర్వహించి ప్రసంగించారు. రోడ్ షోలో వారికి ప్రజలు అడుగడుగునా ఘనస్వాగతం పలికారు. ఈ సందర్భంగా పురంధేశ్వరి మాట్లాడుతూ దళితుడుని ముఖ్యమంత్రిని చేస్తానని చెప్పి కెసిఆర్ మాట తప్పారని, దళితబంధులో టిఆర్ఎస్ ఎమ్మెల్యేలు కమిషన్లు తీసుకున్నారని స్వయంగా కెసిఆర్ ఒప్పుకున్నారని తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో ప్రజలు మార్పును కోరుకుంటూ బిజెపిని బలపరుస్తున్నారన్నారు. బిఆర్ఎస్ ఇచ్చిన హామీలు నీటిమూటలుగా మారాయన్నారు. మోసపూరిత వాగ్దానాలతో రెండుసార్లు అధికారంలోకి వచ్చిన బీఆర్ఎస్ పార్టీ అవినీతి అక్రమాలపై ప్రజలు తిరగబడతారన్నారు. ఇంటికో ఉద్యోగం ఇస్తామని హామీ ఇచ్చి తొమ్మిదేళ్లు అధికారంలో కేసీఆర్ మాట తప్పారు. టీఎస్పీపీస్సీ నోటిఫికేషన్ ఇచ్చి, అదే కార్యాలయం ద్వారా పేపర్‌లీక్ అవడంతో అభ్యర్థులు ఇక్కట్లు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్కేపురం కార్పొరేటర్ రాధాధీరజ్‌రెడ్డి, జిల్లా బిజెపి ప్రధాన కార్యదర్శి పిట్ట ఉపేందర్‌రెడ్డి, ధీరజ్‌రెడ్డి, రాములుయాదవ్, కరుణ, సుమ పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరి రుణం తీర్చుకుంటా: అందెల...

సరూర్‌నగర్, ప్రభాతవార్త: ఈ ఎన్నికల్లో తనకు అండగా ఉండి గెలుపుకు సహకరించే వారి రుణం తీర్చుకుంటానని మహేశ్వరం నియోజకవర్గ బిజెపి అభ్యర్థి అందెల శ్రీరాములుయాదవ్ స్పష్టం చేశారు. మీర్‌పేట్ కార్పొరేషన్ నుండి బిఎంఎస్ ఆధ్వర్యంలో తరలివచ్చిన ఆటో యూనియన్ల వారు అందెలను కలిసి మద్దతు తెలిపారు. స్థానికనాయకులు చవ్వ శ్రవణ్, ముఖేష్‌ల ఆధ్వర్యంలో భారీ ర్యాలీతో తరలివచ్చి సంఘీభావం తెలిపిన ఆటో యూనియన్ల నాయకులు, డ్రైవర్లకు అందెల కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆటో డ్రైవర్ల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తాననీ ముఖ్యంగా చలాన్ల బాధలు లేకుండా చేసి ఆటో స్టాండ్లు, ప్రమాద బీమా సౌకర్యాల కోసం కృషి చేస్తామని తెలిపారు. ఆటో డ్రైవర్ల కుటుంబాల్లో సంతోషం నింపడానికి చర్యలు తీసుకుంటానని ఆయన భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో శ్రీకాంత్, శ్రీనివాస్‌లతో పాటు పలువురు పాల్గొన్నారు.

సింగరేణి విశ్రాంత ఉద్యోగుల సమస్యలపై రాజకీయ పార్టీలు స్పందించాలి

సమావేశంలో మాట్లాడుతున్న రామచంద్రరావు, బానయ్య తదితరులు

ఎల్‌బినగర్, నవంబర్ 23 ప్రభాతవార్త: సింగరేణి విశ్రాంత ఉద్యోగుల సమస్యలపై రాజకీయ పార్టీలు స్పందించి సమస్యను పరిష్కరించాలని సింగరేణి రిటైర్డ్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు దండంరాజ్ రామచందర్ రావ్, ప్రధాన కార్యదర్శి బుపెల్లి బానయ్య, ఉపాధ్యక్షులు ఆళవందార్ వేణు మాధవ్ డిమాండ్ చేశారు. నాగోల్ డివిజన్ లలితా నగర్ కమ్యూనిటీ హాల్‌లో గురువారం సింగరేణి రిటైర్డ్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ దండంరాజ్ రామచందర్‌రావ్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సింగరేణి విశ్రాంత ఉద్యోగులకు గత 25 సంవత్సరాల పెన్షన్ పెంచకపోవడంతో కడుహీన స్థితిలో జీవిస్తున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్ర ప్రబుత్వం, రాష్ట్ర ప్రబుత్వాలు రాజకీయ పార్టీలు, కార్మిక సంఘాలు మా సమస్య గురించి పట్టించుకోవడం లేదని, గతంలో సింగరేణి ఏరియా హాస్పిటల్స్‌లో విశ్రాంత ఉద్యోగులకు ఉచిత వైద్యం ఇచ్చేవారని, ప్రస్తుతం ఆ అవకాశంలేకుండా పోయిందన్నారు. సింగరేణి ఉద్యోగులకు పెన్షన్ పెంపు, అన్ని రకాల అపరిమిత ఉచిత వైద్య సౌకర్యం, బస్సులలో వయోధికులకు ఉచిత రవాణా సౌకర్యం కల్పించాలని రాజకీయ పార్టీలకు విజ్ఞప్తి చేశారు. హైదరాబాద్‌లో నివసించేవారంతా డిసెంబర్ 23న సింగరేణి స్థాపన దినోత్సవం జరపాలని నిర్ణయించామన్నారు. మాకు రావాల్సిన అన్ని బెనిఫిట్లను వచ్చే విధంగా రాజకీయ పార్టీలు కార్మిక సంఘాలు కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో సంయుక్త కార్యదర్శి ఎస్.నర్సింగ్ రావ్, సలహాదారులు టి.ఉమాకర్, కార్యవర్గ సబ్యులు బి.బీరయ్య పి.కుమారస్వామి,ఎస్.లక్ష్మీ నారాయణ,గీస కనకయ్య, రాజనర్సు పాల్గొన్నారు.

ఈవీఎంల పరిశీలన : రిటర్నింగ్ అధికారి

ఈవీఎంలను పరిశీలిస్తున్న రామ్‌కుమార్ సథురప్పన్

ఎల్‌బినగర్, నవంబర్ 23 ప్రభాతవార్త: శాసనసభ ఎన్నికల నేపథ్యంలో సరూర్‌నగర్ ఇండోర్‌స్టేడియంలో రిటర్నింగ్ అధికారి ఎస్.పంకజ ఆధ్వర్యంలో ఈవిఎంల పరిశీలన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎల్బీనగర్ ఎన్నికల జనరల్ ఆబ్జర్వర్ రామ్‌కుమార్ సథురప్పన్ సందర్శించి ఈవీఎంలను పరిశీలించినట్లు పంకజ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఈఆర్వో రవీందర్ కుమార్, ఏఆర్ఓలు అరుణకుమారి, దశరథ్, తహసిల్దార్ బి. సునీత, నోడల్ అధికారులు, ఎన్నికల సిబ్బంది పాల్గొన్నారు.

సబితమ్మలాంటి ప్రజాప్రతినిధిని ఇంత వరకు నేను చూడలేదు.. ఆమెను గెలిపించుకోండి : సిఎం కెసిఆర్



ప్రజాశీర్వాద సభలో ప్రసంగిస్తున్న సిఎం కెసిఆర్: పక్కన అభ్యర్థి సబితారెడ్డి

కెసిఆర్‌ను వేదిక వద్దకు తీసుకెళ్తున్న సబిత, కార్తీక్‌రెడ్డి, కౌశిక్‌రెడ్డిలు

సరూర్‌నగర్, నవంబర్ 23 ప్రభాతవార్త: మహేశ్వరం నియోజకవర్గ అభివృద్ధికి అహోరాత్రులు కృషి చేస్తున్న సబితా ఇంద్రారెడ్డికి భూదేవి అంత ఓపిక ఉంది.. మంత్రి అనే గర్వంలేకుండా చాలా ఓపిగ్గా పని చేస్తున్నారు.. ఇలాంటి ఎమ్మెల్యేను తాను ఇంతవరకు చూడలేదనీ.. ఆమెను ఈ ఎన్నికల్లో గెలిపించుకోండంటూ సిఎంకెసిఆర్ నియోజకవర్గ ప్రజలకు పిలుపునిచ్చారు. బాలాపూర్ సమీపంలోని సుల్తాన్‌పూర్‌లో గురువారం ఉదయం జరిగిన ప్రజాశీర్వాద సభకు వచ్చిన కెసిఆర్ సబితా ఇంద్రారెడ్డిపై ప్రశంసల జల్లు కురిపించారు. నియోజకవర్గ అభివృద్ధికి, సమస్యల పరిష్కారానికి, ప్రజా సంక్షేమానికి ఆమె చాలా కష్టపడి చేస్తున్నారనీ తమను ఒప్పించి వందల కోట్ల నిధులు సాధించారని కెసిఆర్ కితాబిచ్చారు. సుదీర్ఘ రాజకీయ అనుభవం ఉన్నా కించిత్ గర్వం లేకుండా ఓపిగ్గా ఉదయం మొదలు రాత్రి వరకు ప్రజలతో మమేకమై పని చేస్తున్న ఆమె నియోజకవర్గానికి ఎంతో చేశారని అన్నారు. కందుకూరుకు మెడికల్ కాలేజీ, కందుకూరు వరకు మెట్రో రైలు పొడిగింపు, నియోజకవర్గంలోని వివిధ ప్రాంతాల్లో ప్రభుత్వ కాలేజీలు, వరద ముంపు ప్రాంతాల్లో నాళాలు, ట్రంక్‌లైన్ల కోసం, తాగు నీటి సమస్యల పరిష్కారానికి పైప్‌లైన్ల ఏర్పాటు కోసం, చెరువుల సుందరీకరణ కోసం వందల కోట్లు నిధులు సాధించుకున్నారని సిఎం వెల్లడించారు. పద్ధతిగా, హుందాగా ఉంటూ ప్రజల కోసం పని చేసే ఆమెపై ఎవరు ఎన్ని విమర్శలు, ఆరోపణలు చేసినా ప్రజలు నమ్మకండనీ ఈ ఎన్నికల్లో ఆమెను గెలిపించుకోండని కెసిఆర్ సూచించారు.

మూడవ సారి సిఎంగా కెసిఆర్ ప్రమాణ స్వీకారం చేస్తారు: సబిత

ఈ ఎన్నికల తర్వాత ముచ్చటగా మూడవ సారి కెసిఆర్ తెలంగాణ రాష్ట్ర సిఎంగా ప్రమాణ స్వీకారం చేస్తారని మహేశ్వరం నియోజకవర్గ బిఆర్ఎస్ అభ్యర్థి, రాష్ట్ర విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి అన్నారు. ప్రజాశీర్వాద సభలో ఆమె మాట్లాడుతూ సిఎం కెసిఆర్ సహకారం వల్లే నియోజకవర్గానికి సుమారు రూ.2 వేల కోట్ల నిధులు తీసుకొచ్చి అభివృద్ధి పనులు చేయించానని వెల్లడించారు. సిఎం ఇచ్చిన అదనపు నిధుల వల్లే ఇక్కడ అభివృద్ధి, సమస్యల పరిష్కారం సాధ్యమైందని ఆమె పేర్కొంటూ కెసిఆర్‌కు కృతజ్ఞతలు తెలిపారు. వర్షం పడుతున్నా సిఎం కెసిఆర్ సభకు అశేషంగా తరలివచ్చిన మహేశ్వరం నియోజకవర్గ ప్రజానీకానికి, పార్టీ నాయకులు, కార్యకర్తలు, అనుబంధ శ్రేణుల వారికి సబితారెడ్డి ధన్యవాదాలు తెలిపారు.

అభివృద్ధిని చూసి మరోసారి గెలిపించండి : సుధీర్‌రెడ్డి

మన్సూరాబాద్ డివిజన్‌లో పాదయాత్రలో సుధీర్‌రెడ్డి

సమావేశంలో మాట్లాడుతున్న బిఆర్ఎస్ అభ్యర్థి సుధీర్‌రెడ్డి

హయత్‌నగర్, సైదాబాద్, నవంబరు 23 ప్రభాతవార్త: ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పనిచేశా... దాదాపు సమస్యలన్నింటినీ పరిష్కరించా. చేసిన అభివృద్ధిని చూసి ఓటువేసి మరోసారి గెలిపించండి. మిగిలిపోయిన కొద్దిపాటి పనులను కూడా పూర్తిచేసి సమస్యలు లేకుండా చూస్తానంటూ ఎల్.బి.నగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి మన్సూరాబాద్ డివిజన్ పరిధి హయత్‌నగర్‌ప్రాంతంలోని కాలనీల్లో గురువారం ఎన్నికల పాదయాత్ర ద్వారా ప్రచారాన్ని కొనసాగించారు. ఆయనకు మంగళ హారతులు, డప్పు వాయిద్యాలతో కాలనీవాసులు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... గత పదిహేనేళ్లుగా గెలుపు ఓటములతో సంబంధం లేకుండా ప్రజలతో మమేకమై సమస్యల పరిష్కారం కోసం పనిచేస్తున్నానని కొత్తగా వచ్చే వారి మాయమాటలు నమ్మి మోసపోవద్దని కోరారు. కేసీఆర్, కేటీఆర్ సలహాలు,సూచనలతో నియోజకవర్గాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దేందుకు ప్రణాళికలను సిద్ధం చేశానన్నారు. నియోజకవర్గంలోని కాలనీలు, సమస్యలు తెలియని నాయకులు తాను అన్నీ చేస్తానంటూ చెబుతున్నారని ఎన్నికల తరువాత వారు ఉండేది ఎక్కడో వారికే తెలియదన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో అన్ని వర్గాలకు రక్షణ ఉంటుందని, ప్రతిపక్ష పార్టీలను నమ్మి మోసపోవద్దన్నారు. కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ కొప్పుల విఠల్‌రెడ్డి, మహిళా విభాగం అధ్యక్షురాలు కొసనం ధనలక్ష్మి, నరహరిశెట్టి సుమంత్ పాల్గొన్నారు.

అభివృద్ధికి పట్టం కట్టండి: సుధీర్‌రెడ్డి... బాక్స్ డ్రెయిన్ నిర్మాణం చేపట్టడం వల్లే లింగోజిగూడ డివిజన్‌లోని చాలా కాలనీలకు వరదముంపు సమస్య తొలగిపోయిందని దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి అన్నారు. మాజీ కార్పొరేటర్ ముద్రబోయిన శ్రీనివాసరావు ఆధ్వర్యంలో డివిజన్‌లోని పలు కాలనీలకు చెందిన సీనియర్ సిటిజన్స్‌తో నిర్వహించిన ఆత్మీయ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన సుధీర్‌రెడ్డి మాట్లాడుతూ బాక్స్‌డ్రెయిన్ నిర్మాణ సమయంలో ప్రతిపక్షాలు అనవసరమైన రాద్దాంతం చేసినప్పటికీ వాటిని పట్టించుకోకుండా పనులు చేపట్టడం జరిగిందన్నారు. నియోజకవర్గంలోని ప్రతి గల్లీలోని సమస్య తనకు తెలుసునని, చాలావరకు సమస్యలను పరిష్కరించడం జరిగిందన్నారు. సీనియర్ సిటిజన్స్ తన దృష్టికి తీసుకువచ్చిన సమస్యలన్నింటిని రాబోయే రోజుల్లో పరిష్కరిస్తానని అన్నారు. కారు గుర్తుకు ఓటు వేసి తనను మరోసారి ఆశీర్వదించి గెలిపించి ఎల్‌బినగర్‌లో అభివృద్ధికి ఆటంకం కలుగకుండా చూడాలని ఆయన ఓటర్లను కోరారు. ఈ కార్యక్రమంలో వరప్రసాద్‌రెడ్డి, రాజశేఖర్‌రెడ్డి, చిత్తలూరి వెంకటేశ్వర్లు, మధుసాగర్, శ్రీధర్‌గౌడ్, తిలక్‌రావు, రాకేష్‌తాగూర్, వెంకట్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సేవకునిగా వచ్చిన కెఎల్ఆర్‌ను గెలిపించాలి: చల్లా నర్సింహారెడ్డి

కెఎల్ఆర్‌కు ఓటు వేయాలని కోరుతున్న డిసిసి అధ్యక్షుడు చల్లా నర్సింహారెడ్డి

సరూర్‌నగర్, నవంబర్ 23 ప్రభాతవార్త: మహేశ్వరం నియోజకవర్గానికి సేవకునిగా వచ్చి ఎన్నికల్లో పోటీ చేస్తున్న కాంగ్రెస్ అభ్యర్థి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని రంగారెడ్డి డిసిసి అధ్యక్షుడు చల్లా నర్సింహారెడ్డి ప్రజలను కోరారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆయన మీర్‌పేట్ కార్పొరేషన్‌లోని జిల్లెలగూడ, అంబేద్కర్‌నగర్, మైత్రిపురం తదితర ప్రాంతాల్లో పర్యటించి ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఆయన ఇంటింటికి తిరిగి కాంగ్రెస్ ఆరు గ్యారంటీ కరపత్రాలను పంచి కెఎల్ఆర్‌కు మద్దతు ఇవ్వాలని కోరారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అభివృద్ధి, సంక్షేమం కాంగ్రెస్ పాలనలో సాధ్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో చల్లా బాల్‌రెడ్డి, సిద్దాల శ్రీశైలం, గంగమ్మ, ఆల శ్రీనివాస్‌రెడ్డి, ఐతరాజు భాస్కర్, శేఖర్‌రెడ్డిలతో పాటు పలువురు పాల్గొన్నారు.

పేదల కష్టాలు తీరాలంటే బిఆర్ఎస్‌ను గెలిపించాలి : మమతారాజశేఖర్‌రెడ్డి

పాదయాత్ర చేస్తూ ప్రచారం నిర్వహిస్తున్న మర్రి మమతారాజశేఖర్‌రెడ్డి

మల్కాజిగిరి, అల్వాల్, నవంబర్ 23 ప్రభాతవార్త: పేదల కష్టాలు తీరాలంటే మల్కాజి గిరి నియోజకవర్గంలో బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి మర్రి రాజశేఖర్‌రెడ్డిని గెలిపించాలని ఆయన సతీమణి మర్రి మమతా రాజశేఖర్‌రెడ్డి పేర్కొన్నారు. మచ్చ బొల్లారం, సాయిబాబానగర్, అల్వాల్ కాలనీలలో కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్‌రెడ్డితో కలిసి పాదయాత్ర నిర్వహించి ఇంటింటికి తిరిగి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వం మహిళల అభివృద్ధి, సంక్షేమానికి ఎన్నో పథకాలు ప్రవేశపెడుతు